AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 210 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 10-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



కాలమే సమాధానం చెబుతుంది..నేను కాదన్న శివకుమార్




'ఇదే రిపీట్ అయితే మళ్లీ పరీక్షకు ఆదేశిస్తాం

## అవసరమైనప్పుడు నా కుమారుడు

# రాజకీయాల్లోకి వస్తాడు

### మళ్లీ వైఎస్సార్ నాటి రోజులు రావాలి

వైఎస్ఆర్ వర్ధంతి తర్వాత ఊపందుకున్న పొలిటికల్ ఎంట్రీ ఊహాగానాలు

షర్మిల అధికారిక ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో మొదలైన చర్చ

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు వ్యవసాయ మార్కెట్‌ను పరిశీలించారు.



ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు వ్యవసాయ మార్కెట్‌ను పరిశీలించారు. మిగతా 2లో

## దేశం కోసం, ప్రజాస్వామ్య విలువల కోసం ఓటేయండి



ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గెలిపించాలని ఎంపీలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి లేఖ

ఈ ఎన్నికలకు విప్ వర్తించదని, రహస్య ఓటింగ్ ఉంటుందని వెల్లడి

అంతరాత్మ ప్రబోధం మేరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచన

పార్లమెంటరీ సంప్రదాయాలను పరిరక్షిస్తానని హామీ

ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచిన ఇండియా కూటమి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి మిగతా 2లో

## రాష్ట్రంలో యూరియా కొరత లేదు...

# వైసీపీ విష ప్రచారం నమ్మొద్దు

### వ్యవసాయం, సాగునీటిపై చర్చకు రావాలి

యూరియా కొరతపై వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందన్న పార్థసారథి

రైతుల్లో కృత్రిమ భయాందోళనలు సృష్టించి లబ్ధి పొందే ప్రయత్నమని ఆరోపణ

తాము 7 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని వెల్లడి




రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. మిగతా 2లో

## పనితీరును బట్టే పదవులుండాలి



- బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు
- మొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి నేను కూడా అడిగానన్నారు.తాజాగా ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన అర్వింద్.. నేను అహంకారిని అనే ఆరోపిస్తుంటారు.
- నేను పార్టీలో చేరి 8 ఏళ్లు అయింది. ఎవరిపై అహంకారంతో ఉన్నాను? దీనికి జవాబు ఉండదన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి మిగతా 2లో

## ఆస్తుల తాకట్టు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను

# ఒత్తిడి చేయవద్దు

### వ్యవసాయంతో పాటు ఇందిరమ్మ ఇండ్లకు రుణాలివ్వండి: భట్టి

### తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్

### రాష్ట్ర అభివృద్ధిలో బ్యాంకర్ల పాత్ర కీలకమైనది

### 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు రైతు భరోసా ఇచ్చాం

వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాలకు విరివిగా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు.

ప్రజాభవన్ లో స్టేట్ లెవల్ బ్యాంకర్లతో సమావేశమైన భట్టి విక్రమార్క.

తెలంగాణ రైజింగ్ -2047 లో బ్యాంకర్ల పాత్ర కీలకమైనదన్నారు.

3.87 లక్షలతో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర భాగాన నిలిచిందని, వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో దేశంలోనే రాష్ట్రం నంబర్ వన్ గా ఉందని చెప్పారు.

వ్యవసాయ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

రైతులకోసం రుణమాఫీ, రైతుభరోసా, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

వార్షిక రుణ ప్రణాళికలో మొదటి క్వార్టర్ లోనే 33.64 శాతం సాధించడం అభినందనీయం అన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాలకు విరివిగా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు.రాష్ట్ర అభివృద్ధిలో బ్యాంకర్ల పాత్ర కీలకమైనదని చెప్పారు. ప్రజాభవన్ లో స్టేట్ లెవల్ బ్యాంకర్లతో సమావేశమైన భట్టి విక్రమార్క.. ఈ సందర్భంగా మాట్లాడారు. మిగతా 2లో



## రైతులందరికి యూరియా అందేలా చర్యలు తీసుకోవాలి



- రైతులందరికి యూరియా అందేలా చర్యలు తీసుకోవాలి అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధికారులకు సూచించారు.
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం బోయపల్లి రోడ్డు న్యూగంజ్‌లోని హాకా రైతు సేవా కేంద్రం వద్ద యూరియా పంపిణీని పరిశీలించి, రైతులతో మాట్లాడారు.
- తెల్లవారుజామున నుండి రైతులు యూరియా కోసం లైన్‌లో వేచి ఉంటున్నారని తెలిపారు. మిగతా 2లో

ఏపీ

## రష్యా చమురు కొనుగోళ్లపై రెండోదశ ఆంక్షలు సిద్ధం: ట్రంప్

రష్యా కు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.



రష్యా కు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.మాస్కో నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలకు మిగతా 2లో

## భారత్ వంటి దేశాలపై ఆంక్షలు సరైన నిర్ణయమే: జెలెన్‌స్కీ

రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు.



రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు.మాస్కో-కీవ్ మధ్య సంధి మిగతా 2లో

## 800డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

ఉక్రెయిన్‌లో రష్యా దళాలు బీభత్సం సృష్టించాయి. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని కేబినెట్ బిల్డింగ్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడులతో విరుచుకుపడింది.



కీవ్: ఉక్రెయిన్‌లో రష్యా దళాలు బీభత్సం సృష్టించాయి. ఆదివారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని కేబినెట్ బిల్డింగ్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడులతో విరుచుకుపడింది. మిగతా 2లో

## ఏపీలో 11 మంది ఐఏఎస్ ల బదిలీ-టీటీడీ ఈవో



- ఏపీలో కూటమి సర్కార్ పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని వారు పనిచేస్తున్న స్థానాల నుంచి బదిలీ చేసింది.
- మొత్తం 11 మంది ఐఏఎస్ లను ఇలా బదిలీ చేసింది.
- వీరిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో, గవర్నర్ కార్యదర్శితో పాటు పలు శాఖల కార్యదర్శులు కూడా ఉన్నారు. మిగతా 2లో

## మూడు భాషల విధానం

# హిందీని రుద్దడం కాదు

### నేనూ మూడు భాషలు నేర్చుకున్నా...

### జాతీయ విద్యావిధానానికి (ఎన్ఈపీ) పూర్తి మద్దతు

### కోయంబత్తూరు పారిశ్రామికవేత్తలతో సమావేశమైన మంత్రి నారా లోకేశ్

పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులు, స్నేహపూర్వక విధానాలు

సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ లాజిస్టిక్ హబ్‌గా అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలంటూ వ్యాపారవేత్తలకు పిలుపు

'ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025' కార్యక్రమానికి హాజరైన లోకేశ్

తాను కూడా మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థినేనని వెల్లడి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానానికి (ఎన్ఈపీ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

కోయంబత్తూరులో 'ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఎన్ఈపీలోని మూడు భాషల విధానాన్ని గట్టిగా సమర్థించారు.

ఈ విధానం హిందీని తప్పనిసరిగా రుద్దే ప్రయత్నం కాదని, విద్యార్థులు మూడు భాషలు నేర్చుకునేందుకు ప్రోత్సహించే మంచి అవకాశమని ఆయన అభిప్రాయపడ్డారు.

"నేను కూడా మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థినే. ఇప్పుడు నా కొడుకు కూడా అదే చేస్తున్నాడు.



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానానికి (ఎన్ఈపీ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మిగతా 2లో

## చంద్రబాబు మద్యం విధానానికి మేం వ్యతిరేకం'




- చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోవడానికి తమకు భయం లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు స్పష్టం చేశారు.
- చంద్రబాబుకు సిట్ అనేది జేబు సంస్థగా మారిపోయిందని విమర్శించారు.
- చంద్రబాబు హయాంలో మంచి నీళ్లు దొరకవు. మద్యం దొరుకుతుంది. మిగతా 2లో

అఖండ భూమి
బుధవారం 10-09-2025

## జీనబాడులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి.



**అనంతగిరి,సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం జీనబాడు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు గండి సురేష్, పంచాయతీ వార్డ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం, మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల అక్రమాలకు చెక్ పెట్టవచన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు,సెక్రటరీ రమ్య, విఆర్ఓ ప్రశాంతి, మాజీ ఎంపీటీసీ గంగునాయుడు, వార్డ్ మెంబర్స్,సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి చొరవతో ప్రభుత్వ ఆసుపత్రికి నూతన 108 వాహనం







**చిలకలూరిపేట సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** పేట ప్రభుత్వ ఆసుపత్రికి మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో ఆధునిక సౌకర్యాలు కలిగిన కొత్త 108 అంబులెన్స్ ప్రారంభమైంది. ఈ అంబులెన్స్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంబులెన్స్ అందుబాటులోకి రావడానికి సహకరించిన మాజీ మంత్రి శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావుకు, అలాగే జిల్లా, రాష్ట్ర అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కొత్త అంబులెన్స్‌లోని అధునాతన పరికరాలు అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సకాలంలో చికిత్స అందించడానికి సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రతి లబ్ధిదారుడు ఇంటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి



**అనంతగిరి, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** లబ్ధిదారులందరికీ సక్రమంగా రేషన్ అందాలని సంకల్పంతో రాష్ట్ర కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని పినకోట సర్పంచ్ శిరగం గణేష్ అన్నారు. మంగళవారం పినకోట పంచాయితీ పరిధిలో గల గ్రామాల్లో రేషన్ కార్డుల లబ్ధిదారులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎస్.గణేష్ మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ ప్రభుత్వం అందించే సరుకులు అన్ని సక్రమంగా అందాలని నూతన వరవడికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వీఆర్వో రామకృష్ణ, పంచాయతీ వార్డు మెంబర్లు, వైసీపీ పంచాయతీ ప్రధాన కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావు, మహిళ పోలీస్,డీలర్ ఆర్.శోభన్ బాబు,విఆర్ఏలు,లబ్ధిదారులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**అనంతగిరి,సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, పినకోట పంచాయతీ టీడీపీ పార్టీ సెక్రెటరీ జాకేరు అప్పలకొండ ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....మాజీ మంత్రివర్యులు అరకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాలు మేరకు పండుగ వాతావరణంలో ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ అందజేస్తూ..గత మూడు నెలలుగా 65సవంత్సరముల పైబడిన వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెల ఐదు రోజులు ముందుగా వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందజేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 15 లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ కార్డులు పంపిణీ. కార్డులోని క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే లబ్ధిదారుడు ఎప్పుడు సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే ప్రభుత్వానికి చేరుతుందన్నారు.

## మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయకుండా విరమించుకోవాలి

రాచేటి ప్రసాద్ రావు

బహుజన సమాజ్ పార్టీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి





**పులల చెరువు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారు. దానివల్ల ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలలను ఆదిలోనే చిదిమేస్తున్నారు. ఈ క్రమంలో డాక్టర్ సీట్లన్నీ ప్రైవేటు వ్యక్తులకు సీఎం చంద్రబాబు మరియు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ జరిగితే ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడానికి కోల్పోతారు.ఈ ప్రభుత్వానికి సంబంధించిన నాయకులు ఇతర వ్యక్తులకు మెడికల్ సీట్లను కోట్ల రూపాయలకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది ప్రజల ఆస్తులను తాజాగా కూటమి ప్రభుత్వం పది మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణం చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తారు తన క్యాబినెట్లో ఉన్న మంత్రి నారాయణ పల్నాడు జిల్లాలో ఉన్న భాష్యం ప్రవీణ్ నరసరావుపేట ఎంపీ కి చెందిన విజ్ఞాన్ సంస్థలు అలాగే ఈ రాష్ట్రంలో ఉండబడే ఎన్నో ప్రైవేట్ స్కూల్లో కాలేజీలు తన సొంత సామాజిక వర్గాలకు సంబంధించిన వారికి మెడికల్ కాలేజీలు ధారా దత్తం చేయడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఈ నిర్ణయాన్ని ఇంతటితో మానుకోవాలని బహుజన సమాజ్ పార్టీ హెచ్చరిస్తుంది

## ఎంపీఎఫ్‌సి గోదాము నిర్మాణాలపై కలెక్టర్ దినేష్ కుమార్ సమీక్ష

పెండింగ్ పనులపై నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు ఆదేశం



**రంపచోడవరం,సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, పాడేరు మండలంలో ఎంపీఎఫ్‌సి గోదాము నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై పూర్తి వివరాలతో నివేదికలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఐటిడిఎ పాడేరు, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు, డిసిఓ, మార్కెటింగ్ డిఈ, ఏఈలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు పూర్తయిన పనులపై సమీక్ష జరిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరు అయిన 42 ఎంపీఎఫ్‌సి గోదాములలో ఇప్పటికీ 12 చోట్ల బేస్‌మెంట్ పనులు పూర్తికాలేదని, అలాగే 6 గోదాముల పనులు ఇంకా ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. పనులు ప్రారంభించడానికి అడ్డంకులు ఏవైనా ఉంటే వాటిపై సమగ్ర నివేదికలు అందించాలని ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధి లక్ష్య సాధనలో అడ్డంకులు తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో ఐటిడిఎ పాడేరు ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, చింతూరు ప్రాజెక్టు అధికారి అపూర్వ భరద్వాజ్, డిసిఓ ఎం.వి. రామకృష్ణ రాజు, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# న్యాయం కోసం అమలాపురం ఆర్డీవోను ఆశ్రయించిన మహిళ

బాధితులకు మద్దతుగా కె.వి .పి.ఎస్ వ్యవసాయ కార్మిక సంఘం





**అమలాపురం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అమలాపురం జానకిపేటకు చెందిన నన్ను నా బిడ్డను నా భర్త ఇంట్లో బ్రతకనివ్వండంటూ ఆర్డిఓ దగ్గర ఆవేదన అమలాపురం జానికి పేటకు చెందిన నౌండ్రు మీనాక్షి అనే నాకు నౌండ్రు జగదీశ్ కుమార్ తో తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహమైంది మాకు ఒక బాబు సంతానం కలదు నా భర్త అనారోగ్యం కారణంగా 2023. వ సంవత్సరంలో కాలం చేసారు తరువాత నాకు కొద్దిరోజులుగా అనారోగ్యంగా ఉన్న కారణంగా మా పుట్టింటికి నా బిడ్డను తీసుకొని వెళ్లి నా ఆరోగ్యం కుదిట పడిన తరువాత అనగా ది 01.09. 2025 తేదీనాడు అమలాపురం జానికి పేటలో గల నా ఇంట్లోకి నేను నా బిడ్డ తీసుకొని వెళ్తుండగా నన్ను వెళ్ళనివ్వకుండా నా మరిదిలు మా అత్తగారు నా ఆడపడుచులు అడ్డుపడి మమ్ములను చాలా ఇబ్బందులకు గురి చేశారు నేను అరుబైట నిలబడి కాలకృత్యాలు కోసం వెళుతుంటే నా మరిది రాజేష్ నన్ను వెంబడిస్తూ వీడియోలు ఫోటోలు తీస్తు కాలకృత్యాలకు వెళ్ళనివ్వకుండ నా వెంట తిరుగుతూ నేను ఎటు వైపు వెళితే అటువైపు సెల్ ఫోన్లొ చిత్రీకరిస్తు ఇబ్బందులకు గురిచేసారు రాత్రి 11 గంటల వరకు నన్ను నా ఇంట్లోకి వెళ్లానివ్వకుండా ఆరుబయటే నన్ను నా బిడ్డను కూర్చోబెట్టి నానా దుర్భాషలాడి ఇబ్బందులకు గురిచేసారు పిల్లవాడు తాగడానికి పచ్చి మంచినీళ్లు కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు నన్ను గురి చేశారు నానా దుర్భశాలడుతూ కొట్టడానికి వచ్చారు నన్ను నా బిడ్డను చంపేస్తామని నా మరుదులు నౌండ్రు రాజేష్. రమేష్. రవితేజ. నరేష్ మరియు మా అత్తగారు అడబడుసు బెదిరిస్తున్నారు నాపై తప్పుడు ప్రసారం చేస్తున్నారు నా పై తప్పుడు కేసులు పెట్టి వేదించాలని చూస్తున్నారు పోలీసు వారికీ ఫోన్ చేసి నన్ను అక్కడి నుంచి వెళ్ళిపోమని బలవంతం చెయ్యసాగరు నాకు న్యాయం చేయాలని రాత్రి 11 గంటలకి నీను నా బిడ్డ తీసుకొని అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సిఐ గారికి పిర్యాదు ఇచ్చాను అప్పటికే చేలా రాత్రి సమయం అయినందున పోలీసు వారు ఉదయం రమ్మని చెప్పగా నేను నా బిడ్డను తీసుకొని మరునాడు సాయంత్రం వెళ్ళాను అయితే వినాయక చవితి బ్యాందొబస్తూ అడవిడిలొ పోలీస్ వారు బిజీగా ఉన్న కారణంగా నా భర్త కుటుంబ సభ్యులను పిలిచి మా ఇరువురిని గొడవలు పడొద్దని చెప్పి నాలుగు రోజులు తరువాత రెండు వర్గాలు రండి అని చెప్పినారు కాని ఇంత వరకు నా పిర్యాదు పై నాకు న్యాయం జరగలేదు నా భర్త ద్వారా సంక్రమించిన మా ఇంట్లోకి నన్ను నా బిడ్డ వెళ్ళనివ్వకుండా ఇనుప గ్రిల్ వేసి అడ్డుపడుతున్న వారినుండి మమ్ము రక్షించి నా భర్త నిర్మించిన షాపుల ద్వారా వస్తున్న అద్దెలు మాకు చెందేలా చెయ్యలని నన్ను నా బిడ్డను నా భర్త కుటుంబ సభ్యులు పెడుతున్న ఇబ్బందుల నుండి మాకు విముక్తి కల్పించి మా పై దాడికి వస్తున్నా మా మరిదులు మా అత్తగారు మా అడబడుసు పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయవలసిందిగా బాధిత తల్లి కొడుకు బాధితులకు మద్దతుగా కే వి.పీ.ఎస్ వ్యవసాయ కార్మిక సంఘం అండగా నిలవడం జరిగింది.కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ చెట్టు బత్తులతులసిరావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు నిలిచారు ఒంటరి మహిళకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని వారు ఈ సందర్భంగా తెలిపారు

## ఆక్రమణలో హుకుంపేట సొసైటీ స్థలం

సర్వే చేసి అప్పగించాలని తహసిల్దార్ కు వినతి





**హుకుంపేట, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కబ్జాలకు కాదేది కనర్హం అన్న చందంగా ఖాళీ స్థలాలు ఏవైనా ఉంటే కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కిపోతున్నాయి. ప్రైవేట్ స్థలాలే కాకుండా ప్రభుత్వ స్థలాలను సైతం దర్జాగా కబ్జా చేసి వ్యాపారాలు చేసే లబ్ధి పొందుతున్నారు కబ్జా రాయుళ్లు అనే అభిప్రాయాలు బాటంగా వినిపిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం కు సర్వేనెంబర్ 71/1లో సుమారు 15 సెంట్లు స్థలం కలదు. ఇందులో నాలుగు పాత గోదాములు, ఒక కార్యాలయ భవనం ఉండగా మిగిలిన కాలు స్థలం సైతం పిఏసిఎస్ ఆధీనంలో ఉంది. అయితే ఈ స్థలాన్ని గ్రామానికి చెందిన కొంతమంది స్వార్థపరులు ఆక్రమించుకొని దర్జాగా బడ్డీలు ఏర్పాటు చేసుకొని వ్యాపారులు చేస్తూ తన జేబులో నింపుకుంటున్నారు. ఏళ్ల తరబడి సొసైటీ స్థలం లో వ్యాపారం చేస్తూ లబ్ధి పొందుతున్న అక్రమణదారులు సొసైటీ సిబ్బందిపై తిరగబడుతున్న సంఘటనలు లేకపోలేదు. దీంతో పిఏసిఎస్ చైర్పర్సన్ , సీఈఓ లిఖితపూర్వకంగా మండల తహసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. తమ సొసైటీకి చెందిన భూమిని తమ వద్ద ఉన్న మ్యాప్ ప్రకారం సర్వే జరిపి ప్రొసీడింగ్ పేపర్లు అప్పగించాలని వినతి పత్రంలో కోరారు. కేంద్ర ప్రభుత్వం వారి సహకారం తో భవనం నిర్మించుటకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు ఇలాంటి తరుణంలో ఎటువంటి జంకు బొంకు లేకుండా ఒక సొసైటీ స్థలాన్ని ఆక్రమించి నప్పటికీ గ్రామంలోని ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలో ఆక్రమణదారులు భయపడే విధంగా అధికారులు చర్యలు చేసుకోవడం లేదని అందుకే ఏమాత్రం ఖాళీ స్థలం కనిపించిన ఆక్రమించి పాగా వేస్తున్నారని ఆక్రమణదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటే ఖాళీ స్థలమును కబ్జా చేసేందుకు వెనకడుగు వేస్తారని అభిప్రాయాలు లేకపోలేదు. ఎప్పటికైనా అధికారుల స్పందించి పంచాయతీ ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్పర్సన్ తాంగుల మోహన్ దాస్,మెంబర్లు వంతాల గాసన్న,సరస్వతి, రైతులు సత్తిబాబు,సురేష్ సీఈఓ అప్పలనాయుడు, కృష్ణంరాజు,తదితరులు పాల్గొన్నారు .

## జగన్ కు తెలిసింది విషప్రచారం.. చంద్రబాబుది ఆచరణాత్మక విధానం : ప్రత్తిపాటి







జగన్ .. వైసీపీనేతలు ఉనికికోసమే లేని సమస్యలు ఉన్నట్టు మాట్లాడుతున్నారు.

పీపీపీ విధానం లేకుండా ప్రపంచంలో ఎక్కడైనా అభివృద్ధి జరుగుతుందా?

రాష్ట్రంలో ఎరువల కొరత జగన్.. ఆయన అవినీతి మీడియా సృష్టే

సూపర్ సిక్స్ పథకాలు కంటే సూపర్ హిట్ సభ రెట్టింపు విజయవంతమవుతుంది.

అనంతపురంలో జరిగే ప్రభుత్వ బహిరంగసభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చానని చెప్పుకుంటున్న జగన్.. వాటిని సకాలంలో పూర్తిచేసి పేదవిద్యార్థులకు ఎందుకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకురాలేకపోయారో సమాధానం చెప్పాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం అనేది ప్రపంచవ్యాప్తంగా అన్నిరంగాల్లో ఉందని, ఆ విధానం లేకుండా ఏ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో జగన్ చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ విజయోత్సవ సభా నిర్వహణలో భాగంగా ప్రత్తిపాటి ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించారు. సభను విజయవంతం చేయడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ప్రత్తిపాటి, అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస, మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, సత్యకుమార్, చిఫ్ విప్ జీ.వి. ఆంజనేయులు మరియు ఎమ్మెల్యే లతో కలిసి అనంతపురం సమీపంలోని ఇంద్రప్రస్థనగర్లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం తాడిపత్రి శాసనసభ్యులు జే.సి. అస్మిత్ రెడ్డి నీ, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఏలూరి సాంబశివరావు, అరిమల్ల రాధాకృష్ణ, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు గారితో కలిసి జనసమీకరణ ఏర్పాట్లు చర్చించారు.

**మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడమే తప్ప జగన్ చేసిందేమీ లేదు..**

జగన్ కేవలం దోపిడీ కోసమే వైద్య కళాశాలలను తీసుకొచ్చినట్టు ఉందన్న ప్రత్తిపాటి.. నిజంగా రాష్ట్ర వైద్యరంగాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన ఆయనకుంటే కళాశాలలు నిర్మించేవాడన్నారు. మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడం తప్ప ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదన్నారు. జగన్ ది ప్రచార ఆర్భాటమైతే.. చంద్రబాబుది ఆచరణాత్మక విధానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్ని కూటమిప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. జగన్ కు తెలిసింది విషప్రచారమేనని, వైసీపీ విధానాలతో విసుగెత్తే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఎంతగా విజయవంతం అయ్యాయో, సూపర్ హిట్ బహిరంగసభ అంతకు రెట్టింపు విజయవంతమవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. 15 నెలల్లో ప్రజలకు చేసిన మంచిని చెప్పుకోవడానికే తమ ప్రభుత్వం సూపర్ హిట్ సభ నిర్వహిస్తోందన్నారు. జగన్ లా పరదాల మాటున, నాలుగ్గోడల మధ్యన కూర్చుని ప్రజల్ని ఏమార్చడం తమ నాయకుడికి తెలియదని, ప్రజల్లోకి వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వారి ఆలోచనలు పంచుకుంటున్న నాయకుడిగా చంద్రబాబు కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ చేసిన విధ్వంసంతో పాటు ఎన్నోకష్టాలు, ఇబ్బందులు, సవాళ్లున్నా కూడా చంద్రబాబు ఇన్ని పథకాలు ఎలా అమలుచేస్తున్నారా అని ప్రజలే ఆశ్చర్యపోతున్నారన్నారు.

**ఫలాలు ప్రజలకు అందడం సామాన్య విషయం కాదు..**

పెట్టుబడుల ఆకర్షణలో ప్రపంచమంతా రాష్ట్రంవైపు చూసే పరిస్థితి వచ్చిందని, అందుకు కారణం పారిశ్రామికవేత్తల్లో చంద్రబాబు పట్ల ఉన్న విశ్వసనీయత, నమ్మకమేనని ప్రత్తిపాటి తెలిపారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానుండటం..వాటి ఫలితాలు ప్రజలకు అందడం సామాన్య విషయం కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం .. ప్రజలు ఛీ కొట్టాక విషప్రచారమే లక్ష్యంగా వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందన్నారు. తమను ప్రజలు మర్చిపోయారని గ్రహించే వైసీపీనేతలు, జగన్ ఉనికికోసం లేని సమస్యలపై నానాయాగీ చేస్తోందన్నారు. రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలున్నా, కేంద్రం నుంచి సరఫరా అవతున్నా .. ఎరువల కొరత అంటూ జగన్, ఆయన అవినీతి మీడియా కట్టుకథలు అల్లుతోందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు.

## పుట్టినరోజు కేవలం సంబరాలకే పరిమితం కాక,సేవా కార్యక్రమాలతో,మానవత్వంతో కూడిన పండుగగా జరిగింది

డాక్టర్ చల్లా ప్రభాకర్. ఆలమూరులో ఘనంగా యువ పారిశ్రామిక వేత్త చల్లా సుధీర్ కుమార్ పుట్టినరోజు వేడుకలు.





**ఆలమూరు,సెప్టెంబర్ 9(అఖండ భూమి న్యూస్):**డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు కుమారుడు యువ పారిశ్రామిక వేత్త చల్లా సుధీర్ కుమార్ పుట్టినరోజు వేడుకలు అనేక మంది ఆత్మీయులు,స్నేహితులు, చల్లా ఫాలోవర్స్, కుటుంబ సభ్యుల మధ్య తన స్వగృహం వద్ద పండగ వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాలలతో సుధీర్ కుమార్ ని స్నేహితులు, కుటుంబ సభ్యులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో సుధీర్ కుమార్ భగవంతుడు, మనుష్యుల ఆశీస్సులతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కార్యక్రమం కు విచ్చేసిన ప్రతి ఒక్కరు దీవించారు.అనంతరం వృద్ధులకు, వికలాంగులకు, పారిశుద్ధ కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సుధీర్ కుమార్ ఆలోచనా విధానానికి, సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిలువుటద్దం అని,ఆయన తన పుట్టినరోజును భారీ కేక్ కటింగ్లు, భారీ సన్మానాలకు బదులుగా, సమాజానికి ఏదైనా మంచి చేయాలనే తపనతో,యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా సాగింది అని అన్నారు. సమాజంలో వృద్ధులు, వికలాంగులకు కొంతైనా సహాయ పడడం,వారికి వస్త్రాలు అందించి, వారి ముఖాల్లో సంతోషం చూడటం కన్నా గొప్ప పుట్టినరోజు బహుమతి ఇంకేముంటుందని చల్లా అన్నారు.?ఈ వస్త్ర పంపిణీ కార్యక్రమం ఒక సదుపాయం కోసం ఏర్పాటు చేసిన సాధారణ వేడుక కాదని ఇది మానవ సంబంధాలకు, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచింది అని అయన అన్నారు.ఈ కార్యక్రమం కేవలం ఒక రోజుకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక మార్గాన్ని చూపింది అన్నారు. పుట్టినరోజులను, ప్రత్యేక సందర్భాలను కేవలం వ్యక్తిగత సంతోషాలకే కాకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు కేటాయించినప్పుడు అవి నిజమైన సంతృప్తిని ఇస్తాయి అని, భవిష్యత్తులో యువత, ప్రజానాయకులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా అభిమానులు, సుధీర్ కుమార్ స్నేహితులు, చల్లా ఫాలోవర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రదల్లో కొట్టుకుపోయిన హౌసింగ్ బోర్డ్ స్మశాన వాటిక రోడ్డును పట్టించుకోని అధికారులు

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా బృందం హౌసింగ్ బోర్డ్ స్మశానవాటిక రోడ్డునూ సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మునక్కా మొన్నటి వరదల్లో కామారెడ్డి హౌసింగ్ బోర్డ్ కు సంబంధించిన స్మశాన వాటిక రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయిందని కనీసం రోడ్ ఎంపట ఒక్కరు నడిచే స్థలం కూడా లేకుండా వరదల ఉధృతికి ధ్వంసమైందన్నారు. జిల్లా అధికారులు ఏ ఒక్కరు ఇటువైపు వచ్చిన పాపన పోలేదని కనీసం తాత్కాలిక రోడ్డును నిర్మించలేదని విమర్శించారు. ఇదే కాకుండా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా చెరువులో కుంటలు తెగిపోయి రోడ్లన్నీ ధ్వంసం అయినప్పటికీ ఇంకా అనేక గ్రామాల్లో కనీసం మొరం మట్టి వేయలేదని రాకపోకలు లేక రైతులు గ్రామాల్లో ప్రజలు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు సందర్శించి ప్రభుత్వ ఉన్నత అధికారులకు గాని ప్రభుత్వాన్ని గాని నివేదిక అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రధానంగా కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ తమకేమీ పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నాడన్నారు. ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు, మూదం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వినతిపత్రం అందించిన కామారెడ్డి ఎమ్మెల్యే కె.వి.ఆర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 9 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు గ్రామాలలో రోడ్డు పూర్తిగా దెబ్బ తిన్నాయని వెంటనే నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి మంగళవారం వినతి పత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్లు అత్యధికంగా దెబ్బతిన్న నివేదికలను కేంద్ర మంత్రిగా అందించారు. కామారెడ్డిలో ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టాలని కోరగా దానికి కేంద్ర మంత్రి గడ్కరి పనులు నిర్వహించేందుకు సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## అన్నదాత పోరు నిరసన ర్యాలీ లో పాల్గొన్న మురళీకృష్ణ రాజు



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు తాడేపల్లిగూడెం పట్టణంలో మాజీ డిప్యూటీ సీఎం శ్రీ కొట్టు సత్యనారాయణ మాజీ మంత్రివర్యులు శ్రీ కానుమూరి నాగేశ్వరరావు ,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణ రాజు ఆధ్వర్యంలో అన్నదాత పోరులి నిరసన ర్యాలిగా కార్యక్రమంలో పాల్గొని ఆర్డిఓ ఆఫీస్ కి వెళ్లి వినతి పత్రాన్ని అందజేసి మురళిరాజు మీడియాతో మాట్లాడుతూ రైతన్నకు బాసటగా వైయస్సార్సీపీ ఉంటదని చెప్పి యూరియా సహా రైతులుకు అవసరమైన ఎరువులును వెంటనే పంపిణీ చేయాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు తణుకు నియోజవర్గ ఇంచార్జ్ శ్రీ కానుమూరి నాగేశ్వరరావు నరసాపురం పార్లమెంట్ పరిశీలికుడు శ్రీ ముదునూరి మురళీకృష్ణ రాజు మాజీ డిప్యూటీ సీఎం తాడేపల్లిగూడెం నియోజవర్గం ఇంచార్జ్ కొట్టు సత్యనారాయణ జిల్లా వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్స్ జడ్పీటీసీలు ఎంపీపీలు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## రాజేంద్రపాలెం పి హెచ్ సి కి రెండవ వైద్యాధికారిణి గా స్నేహాలత నియామకం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎట్టకేలకు రెండవ వైద్యాధికారిణి నియమించారు. అన్నమయ జిల్లా నుంచి నూతన వైద్యాధికారిణిగా ఎన్. స్నేహలత ను ప్రభుత్వం నియమియించింది.ఈ మేరకు నూతన వైద్యాధికారి మంగళవారం రాజేంద్రపాలెం పీ హెచ్ సి లో నియమితులైయ్యారు. గత 8నెలలుగా ఈ పి హెచ్ సి లో పనిచేసే వైద్యాధికారి బదిలీ పై వెళ్ళగా ఆ నాటి నుంచి నేటి వరకు రెండవ వైద్య పోస్టు ఖాళీగా ఉంది. దీంతో ఈ ప్రాంత ప్రజలు మహిళా వైద్యాధికారి లేక ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీలు, సాధారణ వ్యాధులపై వచ్చే వారంతా తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. ఇంతకాలానికి మహిళా వైద్యాధికారి నియమితులు కావటంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కవి రచయిత కలోజు నారాయణరావు గారికి ఘన నివాళులు



**గట్టుప్పల్ సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ కవి రచయిత కాళోజి నారాయణరావు. 09. సెప్టెంబర్1914-13 నవంబర్ అతను ఒక 2002. భారతీయ కవిగా ఎన్నో కవిత్వాలు పుస్తకాలు రాసి గ్రంధాలయాలు ఏర్పాటు చేయడం జరిగినది ఫాస్టెస్ట్ వ్యతిరేకాన్ని మరి తెలంగాణ కార్యక్రమంలో. ఎన్నో ప్రఖ్యాతిగాంచిన పుస్తకాలను. అందజేసిన వ్యక్తి ప్రజా కవిగా అని పిలవబడును ఆయనని ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన. స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు అతను1992. భారతదేశంలో రెండవ అత్యున్నతమైన పౌర పుష్కర. పద్మ విభీషం అవార్డును అందుకున్న. వ్యక్తి పోరాటాలు చేసి ప్రజలందరికీ కవిత్వాల రూపంలో ప్రజలను మమేకం చేసిన వ్యక్తి ఈరోజు అతన్ని. పూలమాలవేసి కాళోజి నారాయణరావు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ. గట్టుపల్లి మండలం తాసిల్దార్ ఆఫీస్ లో. ఎమ్మార్వో రాములు. డిప్యూటీ తాసిల్దారు సుకన్య. అదేవిధంగా ఎమ్మార్వో స్టాఫ్స్. భీమనపల్లి ప్రశాంత్. కృష్ణ జైహింద్ సాయి మల్లయ్య. ప్రభుత్వ అధికారులు అందరూ పూలు వేసి అతనికి నివాళులర్పించడం జరిగినది

## నెమళ్లదిన్నె పంచాయతీలోని గంగవరం గ్రామంలో విద్యుత్

అధికారులు గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది.



**సీతారాంపురం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండలంలోని నెమళ్ళదిఈన్నె గ్రామంలో విద్యుత్ అధికారులతో కలిసి గ్రామసభ ఏర్పాటు చేయంజరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ రామచంద్ర మాట్లాడుతూ నెమళ్ళ దిన్నె పంచాయతీలోని నాలుగు గ్రామాలలో కరెంటు తీగలు వేలాడుతూ ఉండడం అలాగే కరెంట్ పోల్స్ దెబ్బతిని ఉండడం అలాగే కొన్ని గ్రామాల్లో వోల్టేజ్ తక్కువగా ఉండడం ఇలాంటి సమస్యలను గమనించి విద్యుత్ అధికారులు ప్రమాదాలు జరగకముందే నివారణ చర్యలు తీసుకోవాలని తద్వారా ప్రమాదాలను అరికట్టాలని గ్రామ ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా కరెంటు సర్వీసులను అందించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ఆలేరులో మావో49వ వర్ధంతి...

పీడిత ప్రజల విముక్తికి మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానమే సరైనది....



**ఆలేరు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచంలోని పీడిత,ప్రజల విముక్తికి మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచన విధానమే సరైనది సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో మావో 49వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949లో మార్క్సిస్టు మహోపాధ్యాయులు మావో జడాంగ్ నాయకత్వంలో కమ్యూనిస్ట్ పార్టీ లాంగ్ మార్చ్, ఎర్రసైన్యం సుదీర్ఘ కాలం వీరోచితంగా పోరాడి లక్షలాది మంది అమరులు అయ్యారని తెలిపారు. హిమాలయాల కంటే విలువైన వారి జీవితాలను త్యాగాలు చేసిన ఫలితంగానే చైనాలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ఏర్పాటు చరిత్రను మావో చెడాంగ్ సొంతం చేసుకున్నారని సొంతం చేసుకున్నారని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మావో అనుసరించిన పోరాటపందా, ఆలోచన, మార్క్సిస్టు దృక్పథం చైనా ప్రజల భవిష్యత్తును మార్చి వేసిందని తెలిపారు. తరతరాల దోపిడీ, పీడనాల నుండి జపాన్ సామ్రాజ్యవాద దురాక్రమణ నుంచి చైనా ప్రజలను విముక్తి చేసి, చైనాను జనచైనగా, విముక్తి చేనగా మార్చిన విప్లవ కమ్యూనిస్టు యోధులు మావో అని ఈ సందర్భంగా కొనియాడారు. మావో పోరాట స్ఫూర్తి, ఆలోచన విధానం వెలుగులో ప్రపంచంలోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకొని, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ, అగ్రరాజ్యంగా వెలుగొంది ఎందుకు కమ్యూనిస్టు ప్రభుత్వం చేస్తున్న కృషి ఏ కారణం అని స్పష్టం చేశారు. నేడు దేశంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను, మత విద్వేష రాజకీయాలను, ప్రజల మధ్యన విభజన రేఖను, ప్రజలపై, ప్రజాస్వామిక వాదుల పట్ల అనుసరిస్తున్న తప్పుడు ధోరణులను, సామ్రాజ్యవాద, బడా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే దోపిడీ విధానాలను ఎండగడుతూ ప్రజలు పోరాట పందాలు ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధానమైన హామీలను నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం నేటికీ అందడం లేదని చెప్పారు. 500 రూపాయలకే గ్యాస్ పథకం అత్యధిక మంది మహిళలకు అందకుండా, అనేక ఆంక్షలు విధిస్తున్నారని చెప్పారు. దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం కలలుగన్న మావో కలలను నిజం చేసేందుకు, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సిటీ ఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, నాయకురాలు చీరబోయిన లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు చీరబోయిన కొమురయ్య, మామిడాల బాల మల్లేష్, అయిల యాకయ్య, పంజాల మురళి, చింతకింది సత్యనారాయణ, గడ్డం మంకయ్య, కొంగరి సాయిరాం, చింతకింది సిద్ధులు, వంగాల నరసింహారెడ్డి, పాకాల నరేష్, బూస శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు....

# అప్పసముద్రం ప్రమాద సంఘటన నేపథ్యంలో క్షతగాత్రులను

ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

చిన్నారుల ప్రమాద విషయం తెలుసుకుని చలించిపోయిన ముఖ్యమంత్రి.. ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటన..!

ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలు..!



**అమరావతి సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి నియోజకవర్గ ప్రజల పట్ల ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆపద్బాంధవుడుగా నిలిచి అభన్న హస్తం అందిస్తున్నారు. అనేక సందర్భాలలో జరిగిన ప్రమాదాలను తెలుసుకొని నేరుగా వారిని కలుసుకొని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామంలో మూడవ రోజు నిమజ్జనం కార్యక్రమంలో బాణా సంచాలు పేలి 9 మంది చిన్నారులకు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం కూడా అందించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి జరిగిన ప్రమాద విషయాన్ని వివరించడం జరిగింది. వెంటనే చలించి పోయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కొక్క చిన్నారికి రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదం ఎలా జరిగింది అనే దాని కంటే, ఇకముందు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోరుకుంటుందని, సంఘటన విషయం తెలిపిన వెంటనే 9 మంది చిన్నారులకు 18 లక్షలు సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా చిన్నారుల కుటుంబాల నివాసాలకు వెళ్లి చిన్నారులను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకొని ప్రభుత్వం ద్వారా వచ్చిన సహాయాన్ని అందజేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. అదేవిధంగా ప్రముఖ వైద్యుడు రవి అవసరమైన చిన్నారులకు ప్లాస్టిక్ సర్జరీ చేసేందుకు కూడా ముందుకు వచ్చారని, అవసరమైన వారికి సర్జరీ చేయించేందుకు కూడా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని నియోజకవర్గ ప్రజలకు అధికారులకు, తెలియజేశారు.

# కావలి లో కదం తొక్కిన రైతు పోరు బాట

ఉదయగిరి నియోజకవర్గం నుండి స్వచ్చందంగా పాల్గొన్న వేలాదిమంది అన్నదాత లు

అన్నదాత లకి యూరియా అన్దిన్చి తక్షణమే ఆదుకోవాలి...

లేనిపక్షంలో అన్నదాత ల తరుపున పోరాటం ఉధృతం చేస్తాం



**కావలి సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉదయగిరి నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అండగా కావలి లో ఆర్డిఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కోసం ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మద్దు నిద్రపోతుంది ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారులు దృష్టికి తీసుకువెళ్లడానికి వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఆర్డిఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షోభం ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు గాని వ్యవసాయ మంత్రి గా అచ్చం నాయుడు గాని ఏమాత్రం చీమకుట్టినట్టైనా లేదు అని ఆయన అన్నారు . రైతులు క్యూలో నిలబడితే దాన్ని బఫే భోజనంతో పోల్చిన అచ్చం నాయుడు అసలు మంత్రి పదవిలో కొనసాగించేందుకు అర్హుడేనా? రైతుల ఇబ్బందులు ఉంటే ఆయనకు భోజనం గుర్తు రావడం దౌర్భాగ్యం. చేసిన తప్పిదాలకు లెంపలేసుకుని రైతులకు క్షమాపణ చెప్పాల్సింది పోయి కష్టాలు వారి పట్ల మానవత్వం చూపించాల్సింది పోయి.. ఇంకా అవమానపరచడం దారుణం అన్నారు . రాష్ట్రానికి వచ్చిన ఎరువుల్లో అధిక భాగం ప్రైవేటుకు మళ్ళించడం వల్లే ఈ సమస్య వచ్చిందని అచ్చం నాయుడే స్వయంగా చెప్పాడు అన్నారు .సహజంగా రాష్ట్రాన్ని కేటాయించిన ఎరువులను 50 శాతం ప్రభుత్వము ఆధీనంలోని మార్క్ ఫెడ్ కు 50% ప్రైవేటుకు కేటాయిస్తారు. ఈ ఎరువులను మార్కెట్ యార్డుల ద్వారా పిఎసిఎస్ లు, ఏపీవోల ద్వారా పంపిణీ చేస్తారు . ప్రైవేటు కేటాయించిన ఎరువులను ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తారు. పద్ధతి ప్రకారం ఇలా జరుగుతుంది. మరి అలా కాకుండా మార్క్ ఫెడ్ ఇవ్వాల్సిన 50% ఎరువులను తగ్గించి ప్రైవేటు కేటాయించడం అత్యంత దుర్మార్గం అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇద్దరూ కూడా రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని గతంలో కన్నా ఎక్కువే ఇచ్చామని చెప్తున్నారు గతంలో కన్నా యూరియా సహా ఎరువులు ఇస్తే రైతులకు ఎందుకు దొరకడం లేదు అన్నారు. సాగు విస్తీర్ణం కూడా ఈ ఖరీఫ్ సీజన్లో తగ్గినప్పుడు ఎరువుల లభ్యత ఎందుకు లేదు అన్నారు . ఈ విషయాలు చూస్తుంటే ఎరువులను బ్లాక్ తరలించి సొమ్ము చేసుకున్నారని సులభంగా అర్థం చేసుకోవచ్చు. సమస్య ప్రైవేటు వ్యక్తుల నుంచి వస్తుందని అనుకున్నప్పుడు వెంటనే ప్రభుత్వ విభాగమైన మార్క్ ఫెడ్ కు కేటాయింపులు ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంలో పెట్టిన గ్రామ వార్డు సచివాలయాలు ఆర్బికేల సిబ్బంది ప్రతి గ్రామాలలోనూ ఉన్నారు కదా వారి సేవలను ఎందుకు వాడుకోలేదు. గతంలో మేము చేసినట్టుగా ఆర్బికేల ద్వారా ఎరువుల పంపిణీ ఎందుకు చేపట్టలేదు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బికేల వ్యవస్థను నాశనం చేశారు ఉచిత పంటల బీమాకు పాతర వేశారు.ఏ సీజన్లో పంట నష్టం వస్తే అదే సీజన్లో ముగిసే లోపు ఇచ్చే ఇన్ పుట్ సబ్సిడీ మరుసటి సీజన్ లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ (నష్ట పరిహారం) ను అందించే పద్ధతిని ధ్వంసం చేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్ని ఎత్తివేశారు. రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు . యూరియా సహా ఎరువులను కొరత లేకుండా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉదయగిరి నలుమూలల నుండి రైతులు, నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్సీపి అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పది ఇల్లు ఉంటే ఏడు ఇళ్లలో జ్వర బాధితులే...

దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులతో సతమతం...

వస్తే తగ్గడానికి వారం రోజుల సమయం....

ప్రైవేటు ఆస్పత్రికి వెళ్ళితే ప్రతి ఒక్కరికీ రూ.7 వేలకు పైగా ఖర్చు. అప్పటికి తక్కుతుందని నమ్మకం లేదు...అప్పులు చేసి బిల్లులు కడుతున్న రోగులు.




**సీతారామపురం (సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** పల్లెలు అనే తేడా లేకుండా ప్రజలు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. ఒక పక్క జ్వరాల సీజన్ కాగా మరో పక్క దోమల దండయాత్రతో ప్రజలు రోగాలతో సతమతమవుతున్నారు. దీంతో ఏ ఆస్పత్రి చూసినా రోగులతో కిటకిటలాడుతున్నాయి.మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులతో ప్రజలు పోరాడుతున్నారు అయితే అధికారులు మాత్రం అరకొర నివారణ చర్యలు తీసుకుని చేతులు దులుపుకొంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో అనేక ప్రాంతాల్లో దోమలు ప్రజలపై దాడి చేస్తున్నాయి. అయితే అధికారులు మాత్రం అరకొర నివారణ చర్యలు తీసుకుని చేతులు దులుపుకొంటున్నారు. పారిశుధ్య పనులు సక్రమంగా చేయకపోవడంతో దోమల కారా?నాలు మండల వ్యాప్తంగా ఎక్కువైపోయాయి.పక్క వర్షాలు కురిస్తే ఇంటి ఆవరణలోనే పూల కుండీలు, నీటి ట్యాంకులు ఇంటిపై ఉన్న ఖాళీ స్థలాలలో నీరు ఎక్కువగా నిలబడి దోమలు విజృంభిస్తున్నాయి. వీధులు, కాలనీలు, శివారు ప్రాంతాలనే తేడా లేకుండా దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. మండలంలో పలు గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం చాలా అధ్వానంగా తయారైంది పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. దీంతో జ్వరాల బాధితులు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నారని ప్రజలు వాపోతున్నారు.గ్రామ పంచాయతీల్లో సరిపడినన్ని నిధులు లేకపోవడంతో గ్రామ పంచాయతీలో డ్రైనేజీలు కాలువలు కూడా శుభ్రం చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. బ్లీచింగ్ ముగ్గు, ఫినాయిల్ వంటి పిచికారీ చేయాలంటే డబ్బులు అవసరం కాగా పంచాయతీల చేయాలంటే డబ్బులు అవసరం కాగా పంచాయతీల ఖజానాలు దాదాపు ఖాళీ అయిపోయాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు రావలసి ఉన్నప్పటికీ ఇంకా విడుదల చేయకపోవడంతో గ్రామ పంచాయతీలు ఆర్థిక లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని పలువురు సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం క్షీణించి రోజురోజుకూ దోమలు పెరిగిపోవడం వల్ల ప్రజలు రోగాలను బారిన పడుతున్నారు.జ్వరం వచ్చిందని ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే రూ.6వేల నుంచి రూ.7 వేలు వసూలు చేస్తున్నారు. రక్త పరీక్షలు, సైలెన్ పెట్టి రూ.7 వేలకు తక్కువ కాకుండా బిల్లు చేతిలో పెడుతున్నారు. దీంతో రోగులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. రోగికి కానీ డెంగీ, మలేరియా వచ్చి ప్లేట్లె లెట్లు గానీ పడిపోతే రూ.60 వేల నుంచి రూ.70 వేలు గుంజేస్తున్నారు. ఈ బిల్లులు చెల్లించలేక సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు వారు అప్పుల పాలవుతున్నారు. జ్వరం వచ్చి ఆసుపత్రికి వెళ్లినా తగ్గకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే అక్కడ ప్లేట్లెట్లు పడిపోయాయని రోగులను భయపెట్టి మరీ డబ్బులు గుంజేస్తున్నారు. పోనీ దీనికి ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య చేయాలన్నా ఆయా ప్రైవేట్ ఆసుపత్రులలోని సిబ్బంది ఆరోగ్యశ్రీ దీనికి వర్తించదని డబ్బులు కడితేనే వైద్యం చేస్తామని ఇబ్బంది పెడుతున్నారు.రోగులు అప్పులు చేసి మరీ ఆసుపత్రులు బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. స్థానిక పీహెచ్ వైద్య సిబ్బంది ప్రతి గ్రామాని సందర్శించి అక్కడ ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన పరిస్థితి సీతారామపురం మండలంలో ఉన్నా అధికారులు, సిబ్బంది పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా వైద్య అధికారులు స్పందించి ప్రత్యేక వైద్య క్యాంపులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతకు సన్మానం





**అనంతగిరి, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సెప్టెంబర్ 5 న జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం రోజు అమరావతి కేంద్రంగా రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఉత్తమ పురస్కార గ్రహీత శెట్టి రాంబాబు కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సన్మానం, అవార్డు అందుకున్న విషయం విదితమే. అయితే అయన పని చేస్తున్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమికొన్నత పాఠశాల, చిలకలగెడ్డలో అక్కడ పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుబ్బారి సైమన్ ఆధ్వర్యంలో ఆయనకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సైమన్,సీనియర్ ఉపాధ్యాయులు గుప్తా శెట్టి లక్ష్మణరావు, పి శేఖర్,పి గోవిందరావు, జి పరశురాం,కే.రాంబాబు,కె డొంబు,పి శేఖర్ పి సునీల్ కుమార్, డి మత్స్యరాజు, ఓ లక్ష్మీనారాయణ,జి గంగ, ప్రసాద్, శైలజ, ప్రభావతి వినోద్ కుమార్,జయసింహ ఉమామహేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ వద్ద చెత్తను తొలగించిన సామాజిక సేవకులు

వనవాసి కళ్యాణ పరిషత్ రాష్ట్ర సంఘటన మంత్రి విద్యాధర్ మహంతిజీ



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** వనవాసి కళ్యాణ్ పరిషత్ రాష్ట్ర సంఘటన మంత్రి కొయ్యూరు మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటన లో భాగంగా అల్లూరు జిల్లా సమాచారం హక్కు చట్టం కోఆర్డినేటర్ సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డితో కలసి కొమ్మిక పంచాయతీ బరంపేట గ్రామంలో బస్సు షెల్టర్ వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అలాగే బస్సులు సమీపంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను బీర్ బాటిల్స్ పేరుకుపోవడం చూసి వాటిని శుభ్రం చేశారు. అనంతరం సంఘటన మంత్రి విద్యార్థి మహంతిజీ బోర్రంపేట యువకులతో మాట్లాడుతూ బస్సు షెల్టర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని యువతకు దిసానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వనవాసి కళ్యాణ్ పరిషత్ కార్యదర్శి పలువురు పాల్గొన్నారు

అఖండ భూమి

బుధవారం 10-09-2025

# శిధిలావ్యవస్థలో యానం హిందూస్మశానవాటిక ఫిర్యాదులు చేసినా స్పందించని ప్రాంతీయ పరిపాలన, మున్సిపల్ అధికారులు

**యానం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** యానాం నియోజకవర్గం జనాభా సుమారు 70 వేలు జనాభా,అందుకు తగ్గట్టు యానాం హిందూ న్మశానవాటిక లేక పోవడంతో యానాం ప్రజలు అనేకరకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజు-రోజుకు పెరుగుతున్న జనాభాతో పాటు అందుకు తగ్గట్టు ప్రజలకు సామాజిక అవసరాల కోసం యానాం హిందూస్మశాన వాటికలో ఏర్పాట్లను చేయడంలో గత యానాం ప్రాంతీయ పరిపాలన మరియు మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారని, హిందూ స్మశానవాటికలో అంత్యక్రియలు ఎక్కడపడితే అక్కడ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని, మున్సిపల్ మరియు ఉన్నతాధికారుల పై మండిపడ్డ యానం ప్రజలు....యానం టైడల్ లాక్ వద్ద ఉన్న హిందూ న్మశాన వాటికలో మున్సిపల్ అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ మరియు ఉన్నతాదికారులకు ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా నిద్రపోతున్నారని ప్రశ్నిస్తున్న యానాం ప్రజలు....ప్రధానంగా యానం టైడల్ లాక్ వద్ద ఉన్న హిందూ స్మశానవాటిక లో దహన సంస్కారాల చేద్దామంటే విరిగిపోయిన బెడ్లలో మరియు ఆరుబయట దహనసంస్కారాలు చేసే పరిస్థితి నెలకొందని మరియు దహనసంస్కారాలు చేసిన తర్వాత స్నానాలు చేయడానికి కూడా నీళ్లసదుపాయం లేదని మరియు చెత్తా చెదారాలతో అపరిశుభ్రంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో యానాం మున్సిపల్




కమిషనర్ మరియు ప్రాంతీయ పరిపాలన అధికారికి ఫిర్యాదు చేసినా సరే ఫిర్యాదును ఫిర్యాదుగానే చూస్తున్నారే తప్ప,అది ప్రజా-సమస్యగా చూడని అధికారులు యానంలో ఉన్నారని ముఖ్యంగా యానాం హిందూ న్మశానవాటికలో సమస్యలతో హిందువులు ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పడం లేదని,శవాన్ని కాల్చడానికి విరిగిపోయిన బెడ్లలో శవాన్ని కాల్చలేక- ఆరుబయటనే పుల్లలుపేర్చి శవాన్ని కాల్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, శవదహనం కోసం ఏర్పాటు చేసిన నాలుగు ఇనుప బెడ్లు నిరూజయోగంగా మారిపోయాయని సంబంధిత అధికారులు స్పందించి యుద్ధ ప్రాదికన కొత్త బెడ్లు మరియు నీళ్ల సదుపాయం ఏర్పాటు చెయ్యాలని



సంబంధిత అదికారులను యానం ప్రజలు కోరారు.. హిందూ స్మశాన వాటికపై మున్సిపల్ అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవటం లేదని, యానం నియోజకవర్గ ప్రజలపై ఎందుకు వివక్ష చూపుతున్నారని అధికారులపై మండి పడుతున్న యానాం ప్రజలు... ఇదేవిదంగా అధికారులు ఉన్నట్లయితే యానాం ప్రాంతీయ పరిపాలన కార్యాలయం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట అంత్యక్రియలు చేయవలసి వస్తుందంటున్న యానాం ప్రజలు...

# ప్రజా సమస్యల ప్రస్తావన..

అధికారుల సమాధానాలు

మున్సిపల్ అత్యవసర సమావేశం

పుర ప్రముఖుల సన్మానం మన బాధ్యత మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని..

**చిలకలూరిపేట సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల ప్రస్తావన, అధికారుల సమాధానాల మధ్య మున్సిపల్ అత్యవసర సమావేశం ముగిసింది. మంగళవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన కేవలం మూడు అంశాల ఎజెండాతో అత్యవసర సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో నిర్వహించారు. సమావేశానికి వైసీపీ తరుపున నలుగురు కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. ఎజెండాలో పొందుపరిచిన ఒకటో అంశంపై పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణంలో చిన్న పాటి సమస్యలు సైతం పరిష్కరించటానికి నిధుల కొరత అడ్డంకిగా ఉందని, ఈ క్రమంలో సన్మానాలకు అయ్యే ఖర్చుతో అభివృద్ధి పనులు చేయవచ్చని వాదించారు. ఈ విషయంలో చైర్మన్ రఫాని కల్పించుకొని పట్టణానికి సేవ చేసిన వారిని సన్మానించుకోవడం సాంప్రదాయమని, గతంలో కోవిడ్ సమయంలోనూ సేవలు అందించిన వారికి ఇదే విధంగా సన్మానించుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత కౌన్సిల్‌కు తియ్యని జ్ఞాపకంగా ఉండి పోతుందని వివరించారు.మీకు



అభ్యంతరం అయితే నేను స్వంతగానైన ఈ కార్యక్రమం చేపట్టాడతనినీ సభకు కాపాడండి సభ్యులకు తెలిపారు.ఇదే సమయంలో మౌలాలి కుక్కల సమస్య, రోడ్లకు మరమత్తులు తదితర అంశాలను ప్రస్తావించారు. ఆక్రమణల తొలగింపు కేవలం ఒక్క కేబీ రోడ్డుకే పరిమితం చేశారా అని ప్రశ్నించారు. 37వ వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమారి మాట్లాడుతూ పట్టణంలోని నీటి సరఫరా సమస్యలపై తన ఆందోళనను వ్యక్తపరిచారు. పట్టణానికి నీటిని సరఫరా చేసే 1500 ఎంఎం పైప్‌లైన్ లీకేజీల వల్ల నీరు ఎక్కువగా వృథా అవుతుందని పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో లీకుల సమస్య తీవ్రంగా ఉందని, ఇందువల్ల కలుషిత నీరు సరఫరా అవుతుందని వెల్లడించారు. మున్సిపల్ డీఈఈ షేక్ అబ్దుల్ రహీం వీటిని సరిచేస్తామని హామీ ఇచ్చారు. 32వ వార్డు కౌన్సిలర్ రాజేంద్ర ఖాళీ ప్రదేశాల్లో జంగిల్ క్లీనింగ్ చేయించాలని కోరారు. సమావేశం





ముగిసిన అనంతరం కూడా సన్మానాల విషయంపై మున్సిపల్ చైర్మన్ రఫాని, పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. దీనికి చైర్మెన్ షేక్ రఫానీ మాట్లాడుతూ పుర ప్రముఖులకు సేవతత్పరులకు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు కళాకారులకు మన ప్రాంత సర్వతభివృద్ధికి పాటుపడిన వారిన పురపాలక సంఘం తరుపున సన్మానించుకోవడం మన బాధ్యత మీకు నచ్చిన నచ్చకపోయినా ఈ కార్యక్రమం చేపట్టాడతనినీ వారికి పురస్కారం చేయడం మన బాధ్యతఅని తెలిపారు

# కాఫీ కాయ తొలుచు పురుగు అనుమానంతో అప్రమత్తమైన యంత్రంగం



ఎంపీడీఓ ఆధ్వర్యంలో కాఫీ తోటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ ప్రతినిధుల బృందం.

కాయ తొలుచు పురుగు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

**మారేడుమిల్లి, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కాఫి తోటలను రక్షించి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలతో మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు బృందంగా ఏర్పడి మారేడుమిల్లి, చటలవాడ పంచాయతీలలో ఉన్న కాఫి తోటలను పరిశీలించారు. జిల్లాలో కొన్ని ప్రాంతాలలో విస్తరించిన కాఫి ప్లాంటేషనులో కాఫి కాయ తొలుచు పురుగు ఉన్నట్లు సమాచారం అందడంతో కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి కాఫి తోటలలో క్షేత్రస్థాయి పరిశీలనలు చేసి నష్ట నివారణ చర్యలు చర్యలు చేపట్టమని అధికారులను ఆదేశించడంతో ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ బృందం మారేడుమిల్లి, చదలవడా కాఫి తోటలను సందర్శించి వివరాలు సేకరించారు. సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ మండలంలో 78 హెక్టర్సులో కాఫి తోటలు 11 బ్లాకులలో విస్తరించి ఉన్నాయని కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తరించి ఉన్న కాఫి తోటలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. చదలవాడ గ్రామ పంచాయతీలో ఉన్న 2 హెక్టర్లు మినహా మిగిలిన 76 హెక్టర్లు అటవీశాఖ అధికారుల పర్యవేక్షణలో ప్లాంటేషన్ ఉందని అన్నారు. అధికారుల పరిశీలనలో కాయ తొలుచు పురుగులు కనుగొనబడలేదని దీనిపై పూర్తి నివేదిక జిల్లా అధికారులకు ఇవ్వడం జరుగుతుందని అయినా కలెక్టర్ ఆదేశాలు మేరకు అధికారులు అప్రమత్తంగా ఉన్నామని ఎంపీడీఓ అన్నారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతులకు భరోసా కల్పించడానికి గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేస్తామని ఎంపీడీఓ అన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి కే. ముత్తయ్య, వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరులు, అగ్రికల్చర్ సహాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసే ఉపాధ్యాయులకు సన్మానం

ఎంఈఓలు ఆంజనేయులు,మల్లు నాయక్

**యర్రగొండపాలెం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని పెద్దబోయలపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు మేకల శ్రీకాంత్,రజనీ బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో మంగళవారం పాఠశాల సిబ్బంది,మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శివ రామ కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓలు ఆంజనేయులు,మల్లు నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.జేమ్స్ ప్రభాకర్, శ్రీకాంత్,రజనీల సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీకాంత్ మండల ఎం.ఎన్.పిగా విశేష కృషి చేశారు. పాఠశాలలో ఆన్ లైన్ రిపోర్టులు , బయోమెట్రిక్



విషయాలుఎప్పటికప్పుడు పూర్తిచేస్తూ విద్యార్థులతో పిల్లలతో కలసి వినూత్న బోధనాపద్ధతులలో బోధనతో చిన్నారుల హృదయాలను గెలుచుకోవటమే గాక మండలవిద్యాశాఖలో ఆన్ లైన్ రిపోర్ట్ పంపిస్తూ మండలానికి మంచి పేరు తీసుకురావటానికి శ్రీకాంత్ చక్కని కృషిచేశారని అభినందించారు.ప్రధానోపాధ్యాయులు జేమ్స్ ప్రభాకర్ తల్లిదండ్రుల కమిటీ సభ్యులతో స్నేహపూర్వక వాతావరణంలో పాఠశాల నిర్వహించేవారనీ అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ 2 మల్లు నాయక్ మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు,బదిలీ పై వెళ్లిన వారు ఎక్కడ పనిచేసినా విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించిబోధన జరిపాలనీ,అలాంటివారిని, గ్రామస్తులు , విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకుంటారనీ అదే మన ఉపాధ్యాయవృత్తికి నిజమైన గౌరవమనీ తెలియచేశారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు యంఇఓ లు సర్పంచి పాఠశాల సిబ్బంది పూలదండలు, శాలువాలు,షీల్డు తో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సర్పంచి వెంకటేశ్వర్లు, ఎస్ఎంసి చైర్మన్ గురవయ్య, స్థల దాత చిన్నయ్య ఉపాధ్యాయులు భాగ్యమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వైపాలెం,వీరాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది



వ్యవసాయ అధికారి కే నీరజ

**యర్రగొండపాలెం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయ శాఖ,అనుబంధ శాఖల అధికారులు మండలంలో యర్రగొండపాలెం,వీరాయపాలెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు.ముందుగా మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని అన్ని రైతు సేవ కేంద్రాలలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని తెలియజేశారు.రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. తద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని లాభసాటి వ్యవసాయం చేసుకోనవచ్చునని సూచించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులైనటువంటి ఘనజీవామృతం, ద్రవ జీవామృతం మరియు జీవ సంబంధమైన ఎరువులను ఉపయోగించడం ద్వారా పెట్టుబడి తగ్గించుకుని పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.గ్రామంలో పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. కౌలు రైతులు సంబంధిత రెవెన్యూ శాఖ ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొంది ఈ పంట నమోదు చేయించుకోవచ్చు.కంపెనీల ద్వారా మొక్కజొన్న మరియు పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. నల్ల బర్లీ పొగాకు నారు పెంచే నర్సరీ యజమానులకు నోటీసులు ఇవ్వడం జరుగుతుంది మరియు వారిపైన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ప్రతి పంటలో ఎక్కువగా వివిధ రకాలైన రసం పీల్చే పురుగులను గమనించడం జరిగింది. ఈ రసం పీల్చే పురుగులు ఆకు అడుగు భాగం లో ఉండి రసాన్ని పీల్చడం వలన ఆకులు ముడుచుకొని పెళుసుగా మారతాయి.రసం పీల్చే పురుగుల నివారణకు ఒక ఎకరానికి 20 పసుపు మరియు బులుగు జిగురు అట్టలను మార్చుకోవాలని సూచించారు. రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయం గా మొక్క జొన్న మరియు కంది పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద మరియు పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం




**బుచ్చిరెడ్డిపాలెం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అత్యవసర కౌన్సిల్ సమావేశం. - బాంబే రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులకై ఆక్రమణలను వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి. - చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి రానున్న వర్షాకాలం సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం నగరపంచాయితి పరిధిలో మురుగు నీటిపారుదలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు పూడికతీత పనులు చేపట్టామన్నారు చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి . పూడిక తీత పనుల కౌన్సిల్ అనుమతికై అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ బాంబే రోడ్డుకు ఇరువైపులా షుమారు 3.5 కిలోమీటర్ల సైడ్ డ్రైన్లు ఆక్రమణలకు గురైవున్నాయన్నారు. తాత్కాలిక, శాశ్వత ఆక్రమణల కారణంగా కాలువలలో పూడిక తీయుటకు వీలులేకుండా ఉన్నందున, మురుగు నీరు పోవుటకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అక్రమణలు కారణంగా వర్షాకాలంలో బాంబే రోడ్డు పై వర్షపు నీరు నిలబడి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. పీర్ల కాలువ నుండి బండా దిబ్బ రోడ్డు వరకు గల కాలువ మరియు %ఖవీ% హాస్పిటల్ నుండి రాఘవ రెడ్డి కాలనీ వరకు గల కాలువ పూడిక పనులకు 10 లక్షలు వెచ్చిస్తున్నట్టు ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి వెల్లడించారు. బాంబె హైవే పక్కన రోడ్డు మార్జిన్లో వ్యాపారలు చేసుకునే వారు ఎవరికి వారు స్వక్షందంగా ఆక్రమాణలు తొలగించుకొని మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో సహకరించాలని ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు మరియు కో అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## 50% సబ్సిడీతో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



**దేవనకొండ సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని నెల్లిబండ గ్రామానికి చెందిన మహిళలకు 50 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లు అందజేస్తున్నట్లు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ... స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి చెందగలరని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన అక్షిత,ఫౌండేషన్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహిళలకు 70 మందికి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, మాజీ జెడ్పిటిసి ఉచ్చురప్ప, మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, అంజి స్వామి, మల్లికార్జున, కోటకొండ రంగడు, అలా దీన్నే రామారావు నాయుడు, తదితరులుపాల్గొన్నారు.

## ముద్రగడ తో మాజీ ఎమ్మెల్యే వర్మ భేటీ

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి లో మంగళవారం మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పితాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ కలవడంతో వీరి ఇద్దరు కలయిక జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. కిర్లంపూడి లో ముద్రగడ పద్మనాభం నివాసానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే వర్మ కు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సాదరంగా స్వాగతం పలికారు. నియోజకవర్గ టిడిపి నేతలును మాజీ ఎమ్మెల్యే వర్మ ముద్రగడ పద్మనాభం కు పరిచయం చేశారు. ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబును మాజీ ఎమ్మెల్యే వర్మ కలవడంతో రాజీకీయా వర్గాల్లో ఆసక్తి చర్చ జరిగింది. ఇటీవల కాలం లో జరుగుతున్న రాజకీయ పరిణామాల్లో ముద్రగడ, వర్మ కలియక భవిష్యత్ లో ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందే.



## నాతవరం మండలంలో వైసీపీ నాయకులు హౌస్ అరెస్ట్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** వైసిపి తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా నాతవరం మండలంలో వైసిపి నాయకులను ముందస్తు అరెస్టు చేశారు నాతవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి వైస్ ఎంపీపీ పైల సునీల్ మాజీ నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బండి గంగరాజు మాజీ ఎంపీటీసీ పత్తి శ్రీనివాస్ బండారు పైడినాయుడు జిల్లేడుపూడి మాజీ సర్పంచ్ లాలం లావరాజు తదితరులను హౌస్ అరెస్టు చేయడం వలన వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ప్రజల కోసం శాంతియుత ధర్నాకి వెళ్లకుండా హౌస్ అరెస్ట్ చేయడం తగదని వారు అన్నారు

## గురువారం జరుగు బిజెపి సమావేశానికి తరలిరండి

నాతవరం మండల బిజెపి అధ్యక్షులు సబి కుమారస్వామి

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి కేంద్రంలో 9వ తేదీ గురువారం 9 గంటలకు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం వద్ద రాష్ట్ర రథసారథి శ్రీ పివిఎన్ మాధవ్ సారధ్యంలో ర్యాలీ బయలుదేరును అధ్యక్షులు స్వాగత సత్కారాలతో విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో వివిధ కళారూపాలతో కార్యకర్తల కోలాటంలతో ఊరేగింపు గా బయలుదేరి పెంటకోట కన్వెన్షన్ కు చేరుకొని 11 గంటలకు సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి నాతవరం మండలంలో గల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని భారతీయ జనతా పార్టీ నాతవరం మండలం అధ్యక్షులు సబ్బి కుమార్ స్వామి కోరారు




## కొత్తకోట పిహెచ్సికి 2వ వైద్యాధికారిని నియమించాలి

పీహెచ్సి వద్ద ధర్నా, నిరసన.



**అనకాపల్లి జిల్లా, రావికమతం, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రావికమతం మండలం కొత్తకోట పీహెచ్సీ పరిధిలో టి.అజ్జాపురం,కోట్నాబెల్లి, జెడ్.బెన్నవరం,చీమలపాడు,పి.పొన్నవోలు పంచాయతీ పరిధిలో 29 గిరిజన గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో కొండ అనుకొని ఉండడంతో తరుచూ మలేరియా,విష జ్వరాలు అనేక వంటి వ్యాధులు వస్తున్నాయన్నారు, గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలంటే ఒక వైద్యాధికారి పిహెచ్సిలో ఉంటే మరోక వైద్యాధికారి గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు, దీనివల్ల గిరిజన ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. తక్షణమే 2వ వైద్యాధికారి పోస్ట్ భర్తీ చేయాలని. గిరిజన గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పిహెచ్సి వద్ద ఆందోళన నిర్వహించారు,అనంతరం వైద్యాధికారికి వింత పత్రం ఇచ్చామని తక్షణమే వైద్యాధికారి నియమించక పోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు, సిపిఎం నాయకులు ఎస్ వలసయ్య, గిరిజన సంఘం నాయకులు పాడి బెన్నయ్య,సింగరపు ఆపారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఎచ్చెర్ల ఎమ్మెల్యే కళా వెంకట్రావుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సత్య ప్రభ

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రేపు అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిర్వహించనున్న "సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్" కార్యక్రమానికి హాజరుకావడానికి వెళ్తుండగా, కర్నూలు విమానాశ్రయంలో ఎచ్చెర్ల శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కిమిడి కళా వెంకట్రావు ని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ 40 ఏళ్లకు పైగా రాజకీయ అనుభవం కలిగిన సీనియర్ నాయకులను కలవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు, మార్గనిర్దేశకంగా నిలిచి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.



## శ్రీ కనకదుర్గమ్మ నవరాత్రి మహోత్సవాలకు కంబాల శ్రీనివాసరావు 2 లక్షల విరాళం



**గోకవరం, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామంలోని వీరభద్రుని గద్దె వద్ద వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు నవరాత్రి మహోత్సవాల నిర్వహణకు గాను ?2 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. సోమవారం రాత్రి గ్రామ ఆర్యవైశ్య సంఘం పెద్దలు, కమిటీ సభ్యులు ఆయనను కలసి ఈ ఉత్సవాలకు సహకరించాలని కోరగా, వెంటనే స్పందించిన శ్రీనివాసరావు దాతృత్వం చాటుతూ విరాళం ప్రకటించారు. అంతేకాక పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని సూచిస్తూ అక్కడి వారికి ప్రతీకాత్మకంగా ఒక మొక్కను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు, కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## యూరియా ఔట్ రీచ్ ప్రోగ్రాం బ్యానర్ ఆవిష్కరణ




**యర్రగొండపాలెం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల కేంద్రంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఆవరణలో యూరియా ఔట్ రీచ్ ప్రోగ్రాం బ్యానర్లను ఆవిష్కరించారు. యూరియా మరియు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచడం తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, గౌరవ ప్రకాశం జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం యర్రగొండపాలెం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా ఔట్రీచ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు యూరియా మరియు రసాయనిక ఎరువుల వాడకం ద్వారా కలిగే నష్టాలను వివరించడం జరిగింది. ప్రత్యామ్నాయంగా సమతుల్య వ్యవసాయం గురించి వివరించడం జరిగింది. రేపు అనగా 10.09.25 న మండల స్థాయిలో మండల అధికారులు మరియు రైతుల సమక్షంలో యూరియా ఔట్రీచ్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## టిడిపి సీనియర్ నాయకులు సుత్తినేని అంకయ్య మృతి ప్రగాఢ సానుభూతి తెలిపిన మండల నాయకులు



**వరికుంటపాడు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** వరికుంటపాడు మండలం లోని , వెంపాడు పంచాయతీ లోని భోగ్యంవారి పల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ లీడర్ మరియు నక్కలగండి రిజర్వాయర్ మెంబర్ అయినటువంటి సుత్తినేని పెద్ద అంకయ్య గారు 09-09-2025 ,మంగళవారం అకాల మరణం పొందారు.వారి పార్థివ దేహాన్ని మండల కన్వీనర్ చంద్ర మధు సూధను,%వఞ%. కన్వీనర్ వెంకన్న,జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర,%ూాజూ% డైరెక్టర్ మానం కొండలరావు ,గ్రామ అధ్యక్షుడు నూతలపాటి వెంకట నారాయణ , పోకా మహేష్ మరియు తదితర టీడీపీ నాయకులు సందర్శించి ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.

## బైక్ దగ్ధం



**జి.మాడుగుల, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** షార్ట్ సర్క్యూట్ వల్ల మంగళవారం పల్సర్ బైక్ దగ్గం అయ్యింది. వంజరి పంచాయతీ, కొర్రపాడు గ్రామానికి చెందిన కొర్ర కళ్యాణం తమ కుమారుని చూడటానికి బాయ్స్ 2 పాఠశాలకు వచ్చాడు. ఆసుపత్రి ఘాటీ ఎక్కుతున్నప్పుడు బైక్ నుండి తనకు విద్యుత్ షాక్ కొట్టినట్టు అనిపించడంతో, సమీపంలోని పాఠశాల వద్ద బైక్ ను నిలిపివేసి తమ కుమారుని చూడటానికి పాఠశాల లోపల వెళ్ళాడు.బైక్ కు అనుకోకుండా నిప్పు అంటుకొని పూర్తిగా దగ్గం అయిపోయింది.

## ఘనంగా గణేష్ నిమజ్జనం



**జి.మాడుగుల, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మండలంలో గణేషుని నిమజ్జ మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాత రెవెన్యూ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం 14 రోజులు భక్తి శ్రద్ధలతో పూజించి మంగళ వారం వైభవం నిమజ్జనం చేశారు. నెల డ్యాన్సులు, కోలాటం, దింసా లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా 50 కిలోల లడ్డును చెండే%శీ%గి బ్రదర్స్ స్పాన్సర్ చెయ్యగా దానిని వేలలో వంతల కృష వేణీ 35 వేలకు దక్కించుకున్నారు. నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకో కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సగోరి రామకృష్ణ, కార్యదర్శి వంతల పవన్ కళ్యాణ్, గౌరవ అధ్యక్షుడు గాడి రెడ్డిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజి జయంతిని ఘనంగా జరుపుకున్నారు



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు మున్సిపాల్ కమిషనర్ గోపు గంగాధర్ ఆదివారంలో భీంగల్ పురపాలక కార్యాలయం నందు ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారి జయంతి సందర్భంగా గౌరవ కమీషనర్ గోపు గంగాధర్ గారు ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కమిషనర్ గోపు గంగాధర్ మాట్లాడుతూ మహాన్యుడు జయంతి ఈరోజు మనం అందరం కలిసి జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ప్రజలకు ఒక మంచి సంకేతం ఇచ్చారు చరిత్ర లో ఉన్న మహాన్యులది జయంతి వేడుకలు జరుపుకోవాలని వాళ్ళ ఆశాన్ని ముందుకు తీసుకువెళ్లి బాధ్యత మనదే అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేందర్ వార్డ్ ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా పోరాటాల ఊపిరిగా జీవించిన కిషన్...



**ఆలేరు సెప్టెంబర్ 9. (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోనిపాక గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కోల కిషన్ యావత్ జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేశారని సిపిఐ సీనియర్ నాయకులు సిరంజి సత్తయ్య అన్నారు. మంగళవారం నాడు కిషన్ 21వ వర్ధంతి సందర్భంగా ఆయన మారక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ధర్మ బిక్షం ఎంపీగా ఎన్నికయ్యేందుకు కిషన్ చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ మొత్తం పర్యటించి, ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. నియోజకవర్గంలో అనేక ప్రజా ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోలా దయానంద్, గ్రామ శాఖ కార్యదర్శి పొన్నెబోయిన రవి, ప్రజానాట్యమడుగు జిల్లా ఉపాధ్యక్షులు పోతు ప్రవీణ్, బైరి నాగేందర్, నాయకులు బర్ల ప్రశాంత్, ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి, మహేందర్, చిరంజీవి, సత్తయ్య, కిషన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజా సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు....

# వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర హీనులుగా మిగిలిపోతారు...

.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బిజెపి పాత్ర ఏమిటో బహిరంగ ప్రకటన చేయాలి....

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను చెరిపేసే తరం ఎవ్వరికీ లేదు.

పేదలకు భూ పంపిణీ చేసి, ఆత్మ గౌరవాన్ని పెంచింది ముమ్మాటికి కమ్యూనిస్టులే....

400 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం....

సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు....






**భువనగిరి సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధంలేని బిజెపి, ఆర్ఎస్ఎస్ లు చరిత్రను వక్రీకరించేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, ప్రజా విజయాలు, వాస్తవాలు, వక్రీకరణలు అనే అంశంపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సదస్సుకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అధ్యక్షతన వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వీర తెలంగాణ సాహిదా రైతాంగ పోరాటం ప్రపంచంలో ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందని గుర్తు చేశారు. నాడు తెలంగాణ ప్రాంతంలో దొరలు, జాగీర్దార్లు, పటేల్ పట్వారిలు, నైజాం రజాకార్ యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి జరిపిన మహోన్నతమైన పోరాటం అని కొనియాడారు. ఈ పోరాటం దోపిడీ, పీడనలకు, చాకిరీని నిర్మూలించడం కాకుండా, ప్రజలకు గౌరవాన్ని తెచ్చి పెట్టిందని గుర్తు చేశారు. సుమారు 4000 మంది రక్తతర్పణతో లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ పంచి పెట్టిందని చెప్పారు. నాడు విష్ణు రామచంద్రారెడ్డి,జన్నారెడ్డి ప్రతాపరెడ్డి లాంటి దుర్మార్గులను తరిమికొట్టిన చరిత్ర సాహిదా రైతాంగ పోరాటానికి ఉందని అన్నారు. ఆ పోరాటానికి నాయకత్వం వహించింది కమ్యూనిస్టులు మాత్రమేనని స్పష్టం చేశారు. ఆ పోరాట చరిత్రను ఈ సందర్భంగా ఆయన వివరించారు. కమ్యూనిస్టులు నాయకత్వంలో 3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలు సాధించి పెట్టిందని తెలిపారు. ఈ పోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని చెప్పారు. భూ పంపిణీ ద్వారా లక్షలాది మంది పేదలకు భూమిని సాధించిపెట్టిన ఘనత కమ్యూనిస్టుల దేనని అన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని పేదలకు అందించింది కమ్యూనిస్టులు మాత్రమేనని స్పష్టం చేశారు. 1946 లోనే మహిళలకు సమాన అవకాశాలు ఇచ్చి, మహిళలని కథనరంగంలో కార్యోన్ముఖులను చేసి, వారిని నాయకత్వంలోకి తీసుకువచ్చిందని వివరించారు. మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి లాంటి వీరవనులను పోరాటాల రంగంలోకి తీసుకువచ్చి, నాయకత్వాన్ని ఇచ్చి పేద ప్రజల హక్కుల కోసం పోరాడేందుకు అవకాశం కల్పించింది కమ్యూనిస్టులేనని తెలిపారు. పేదలకు, మహిళలకు విద్యను అందించే విషయంలో ఆంధ్ర మహాసభ నాయకత్వంలో వయోజన విద్యను ప్రారంభించి, లక్షలాది గ్రామాలలో చదువును నేర్పి, పోరాటాలకు ఉపి కొలిచిందని గుర్తు చేశారు. బండి యాదగిరి, సుద్దాల హనుమంతు, సి నారాయణరెడ్డి, కాళోజి నారాయణరావు లాంటి ఎందరో కవులు, కళాకారులు ముందుకు వచ్చి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లారని కొనియాడారు. ఘనమైన చరిత్ర కలిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరించేందుకు చూస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిగితే బిజెపి, ఆర్ఎస్ఎస్ లు చరిత్ర హీనులు అవుతారని హెచ్చరించారు. 4000 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీరోచిత సాయిధ రైతాంగ పోరాటం అని గుర్తు చేశారు. నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడుతున్న సమయంలో బ్రిటిష్ వారి చెంతన చేరిన గాడ్సే సావర్కర్ల వారసులు బిజెపి, ఆర్ఎస్ఎస్ సంపరివార్ శక్తులు అని ఆరోపించారు. ప్రపంచ చరిత్రలో విరోచిత స్థానం కలిగిన వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఎవరో చెరిపేస్తే చెరిగిపోయేది కాదని స్పష్టం చేశారు. ఆ చరిత్రను ముందుకు తీసుకువెళ్లి, అనేకమంది నాటి పోరాట వారసులు, కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా నేటికీ పని చేస్తున్నారని తెలిపారు. ప్రజలు ఉన్నంతవరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర ఉంటుందని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను గ్రామ గ్రామాన నేటి తరానికి అందించాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందని పిలుపునిచ్చారు. మాజీ కేంద్ర నాయకులు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఉన్న పల్లె, పల్లెకు, చెట్టుకు, పుట్టకు ఒక ప్రత్యేక చరిత్ర ఉందని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు, తాతల, తండ్రుల వారసత్వం కలిగి ఉందని అన్నారు. చరిత్రను వక్రీకరించాలని చూస్తున్న బిజెపికి ఏ చరిత్ర ఉందో చూపెట్టగలరా అని నిలదీశారు. సాయుధ పోరాట చరిత్ర స్ఫూర్తితో నాడు జాకీర్దారులు, పటేల్, పట్వారిలు, రజా కార్ మోకలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసినట్లే నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాదం పై పోరాడి, మతసిచ్చు రేపి తమ పదం కడుక్కోవాలని చూస్తున్న మతోన్మాద మొక్కలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే నిజమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారాసుల అవుతామని అన్నారు. మతోన్మాదంపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర నాయకురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, గుంటూరు శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, గద్దె నరసింహ, జిల్లా నాయకులు సిర్పంగి స్వామి, బోలగాని జయరాములు, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, ఎండి పాషా, బొడ్డుపల్లి వెంకటేశం, గుండు వెంకట నర్సు, గంగాదేవి సైదులు, దొడ్డ యాదిరెడ్డి, మద్దేపురం రాజు, అవ్వరు రామేశ్వరి, రాచకొండ రాములమ్మ, ఎంఏ ఇక్బాల్, వనం ఉపేందర్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేశం, రాగీరు కిష్టయ్య, మల్లెపల్లి లలిత, బల్లూరి అంజయ్య, కోట రామచంద్రారెడ్డి, గోశిక కరుణాకర్, పైళ్ల గణపతి రెడ్డి, దూపటి వెంకటేష్, ర్యాకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, వేముల బిక్షం, గాడి శ్రీనివాస్, కొల్లూరు ఆంజనేయులు, బుర్రు అనిల్, నూకల భాస్కర్ రెడ్డి, రామచంద్రం, రాంబాబు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ భాష మాండలికానికి పట్టం కట్టిన వ్యక్తి కాళోజి నారాయణరావుబి డాక్టర్ సుధాకర్ గౌడ్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ మాండలిక భాషకు పట్టం కట్టిన వ్యక్తి కాళోజి నారాయణరావు అని తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ అన్నారు. కాళోజి జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం ను సౌత్ క్యాంపస్ లో తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈరోజు కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన తెలంగాణ భాషకు చేసిన సేవలకు గుర్తింపుగా తెలంగాణ భాష దినోత్సవం గా ప్రభుత్వం గుర్తించింది అన్నారు. అందుకే ప్రతి సంవత్సరం తెలంగాణ భాష దినోత్సవం జరుపుతామన్నారు. కాళోజి నారాయణరావు ఆయన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారన్నారు. ఆయన రాసిన రచనలు ప్రజలను మేల్కొల్పుతాయని అన్నారు. ఆనాడు నిజాంక వ్యతిరేకంగా రాసిన నేడు ప్రత్యేక తెలంగాణ కోసం రాసిన ఆయన రచన శైలి చాలా భిన్నమైనది అది కేవలం ప్రజల్ని చైతన్య వంతం చేయడం కోసం మాత్రమే ఉండేది అని తెలిపారు. ఆయన తన మాతృ భాషలో మాత్రమే రచనలు చేశాడని అన్నారు. ఎన్ని భాషలు నేర్చుకున్న తన ప్రాంత మాండలిక భాష మాత్రమే మాట్లాడాలని ఆ భాషకు గౌరవం ఇవ్వాలని పట్టు పట్టాడని తెలిపారు. ఆయనను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని మంచి రచనలు చేయాలని ,అవి సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. మరో వక్త ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ హరిత లక్కరాజు మాట్లాడుతూ తాము తల్లి నుంచే తెలుగు భాష నేర్చుకున్నామని, కాళోజి కూడా అలాగే పిలుపునిచ్చారని, విద్యార్థులందరూ మాతృభాష నేర్చుకుంటూ గౌరవించాలన్నారు. నేడు వివిధ భాషలు నేర్చుకునే అవకాశం ఉంది కానీ మాతృభాషలోనే సంభాషించడం వల్ల స్పష్టత ఉంటుందని అన్నారు విద్యార్థులు కాళోజి నుంచి సామాజిక స్పృహ కలిగి ఉండడాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సోషల్ వర్క్ అధ్యాపకులు డాక్టర్ అంజయ్య బందెల మాట్లాడుతూ అసమాజంలో ఉన్న అంతరాలను పోయే విధంగా ప్రజలను మేల్కొల్పేలా కాళోజీ రచనలు సాగాయని వాటిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అంతరాలను పోగొట్టేలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఉప్పు కనకయ్య మాట్లాడుతూ భాషా పదబంధాలు, పలుకుబడుల భాష, నానాడూల భాష గురించి వివరించారు. తెలుగు అధ్యాపకుడు శ్రీను కేతావత్ మాట్లాడుతూ ఒక సిరా చుక్క లక్ష మెదల్ల కదలిక అని కాళోజీ చెప్పారని అందుకే ప్రతి ఒక్కరూ తమ అనుభవాలను ఆలోచనలను రచనలుగా మలచాలని తద్వారా సమాజాన్ని జాగృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హాస్టల్ వార్డెన్ డాక్టర్ యాలాద్రి, డాక్టర్ ఎస్ నారాయణ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నరసయ్య ఏపీఆర్ఓ డాక్టర్ సరిత పిట్ల , దిలీప్, పోతన్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలి.

బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్....



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా 1500 కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు ప్రకటించి, శంకుస్థాపనలు చేశారు తప్ప, అభివృద్ధిలో ఏమాత్రం పురోగతిలేదని బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మెడికల్ కళాశాల, వేద పాఠశాల, గోదాములు, కాల్వపల్లి బ్రిడ్జి, మోటకొండూర్ మండల ప్రభుత్వ కార్యాలయాల కోసం శంకుస్థాపనలు జరిగి వంద రోజులు గడుస్తున్న నేటి వరకు పనులలో ఏమాత్రం పురోగతి లేకుండా పోయిందని ఆరోపించారు. అభివృద్ధి పనులను చేపట్టకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారింగులకు కిష్టయ్య, పుచ్చుల నరసింహ, మోటే శేఖర్, పల్లపు రాజకుమార్, కర్రె లింగస్వామి, ఓరుగంటి శ్రీధర్, బరిగే రాజు, ఇండ్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు....

## ఉత్తమ ఉపాధ్యాయునిగా నంబి శ్రీనివాస్



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని మోతే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల?? ఉపాధ్యాయులు నంబి శ్రీనివాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా విద్యాధికారి అశోక్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగింది......గత 29 సంవత్సరాలుగా మండలం లో తమ అమూల్యమైన సేవలందిస్తూ, ఎంతోమంది విద్యార్థుల బంగారు భవిష్యత్తు కై బాటలు వేసి, జిల్లా వ్యాప్తంగా అందరి%వ% మన్ననలు పొంది నేడు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా శ్రీ నంబి శ్రీనివాస్ (జిల్లా పిఆర్టియు సెక్రెటరీ) అవార్డును అందుకోవడం జరిగింది.. ఇలాగే విద్యార్థులకు అత్యుత్తమ సేవలను అందించి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని వేల్పూరు మండల విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం స్నేహితులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## రోడ్ల మరమ్మతుకు తక్షణ చర్యలు తీసుకోవాలి....

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన సిపిఎం నేతలు....



**బూర్గంపాడు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని సారపాక గ్రామంలోని మసీదు రోడ్డు నుండి తాళ్ల గుమ్మూరు గ్రామానికి వెళ్లే రోడ్లు అత్యంత దారుణంగా ఉన్నాయని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నాడు సారపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైకిల్ పంపిణీ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు హాజరైన సందర్భంగా ఆయనకు రోడ్ల మరమ్మత్తు కోసం వినతి పత్రాన్ని అందజేశారు. చెరువు సింగారం గ్రామంలోని మహిళ తన వ్యవసాయ భూమిలోని పత్తి పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, మహిళ రైతుకు న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కు రోడ్డు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకురాలు పాపినేని సరోజన, ఎస్.కె ఆబిదా, కనకం వెంకటేశ్వర్లు, బత్తుల గోపాలరావు, సర్వ సత్యనారాయణ, ముత్తయ్య, సున్నం లక్ష్మయ్య, తాటి కాసులమ్మ, తదితరులు పాల్గొన్నారు....

## వేశ్య గృహాల తరలింపు కోసం ఏసిపికి ఫిర్యాదు చేసిన ప్రజలు




**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో వేశ్య గృహాల వలన స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు, ప్రజలు స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ, యాదగిరిగుట్ట, గుండ్లపల్లికి చెందిన ప్రజలు మంగళవారం నాడు ఏసీపీ శ్రీనివాస్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణం నుండి పాత నరసింహస్వామి ఆలయానికి వెళ్లే భక్తులు స్వామివారి దర్శనం కోసం భక్తిశ్రద్ధలతో వెళుతుంటే, సమీపంలోని వేశ్య గృహాలకు చెందిన పలువురు యువకులను బలవంతంగా తమ నివాసాలలోకి లాక్కెళ్ళిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనలు స్వామివారి భక్తులకు తీవ్ర ఆటంకాలు కలిగిస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా వేష గృహాల తరలింపు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎసిపి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపుర ప్రముఖులు దీకొండ జోగేశ, పల్లెపాటి నరసింహ, గంధమల్ల ఉపేందర్, గ్యాదపాక చంద్రయ్య, బొజ్జ వెంకటేష్, ఎరుకల హేమేందర్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, గుండ్లపల్లి భరత్, బంధారపు బిక్షపతి, పల్లెపాటి శ్రీనివాస్, ముక్కెర్ల వెంకటేష్, కోనపురం రాజు, తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి

బుధవారం 10-09-2025

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించేందుకు మతోన్మాదుల కుట్రలు

## సిపిఎం ఆరోపణ...

**ఆలేరు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాటంలో కుల, మతాలకు అతీతంగా ప్రజలు నాటి నైజాం నవాబ్, విస్నూర్ రామచంద్రారెడ్డి గుండాల ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాటం చేశారని సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయిధ పోరాటం, విజయాలు, వాస్తవాలు, వక్రీకరణలు వంశంపై నిర్వహిస్తున్న సదస్సుకు ఆయన పార్టీ శ్రేణులతో కలిసి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి ముక్కు కోసం జరిగిన పోరాటాన్ని, నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు హిందూ, ముస్లింల పోరాటంగా చిత్రీకరించేందుకు కుట్రలు చేస్తూ, సమాజాన్ని తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధంలేని బిజెపి, ఆర్ఎస్ఎస్ ల కుట్రలను యువత,



మేధావులు, పాత్రికేయులు వాస్తవాల ఆధారంగా ప్రజలకు తెలపాల్సిన ఆవశ్యకతను వివరించారు. నైజాం నవాబు సైన్యానికి ఎదురొడ్డి ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేటు వద్ద, (కొలనుపాక రోడ్డులోని సిపిఎం కార్యాలయం స్థలంలో) కమ్యూనిస్టు నాయకత్వన 1948 సంవత్సరంలో ప్రజా ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు, నిజాం నిరంకుషాన్ని వ్యతిరేకిస్తూ, ప్రదర్శన నిర్వహిస్తుంటే నైజాం నవాబు సైన్యం అక్కడికి చేరుకొని విచక్షణహితంగా కాల్పులు జరిపారని గుర్తు చేశారు. మా కాల్పులలో పూసలోజు వీరయ్య, రోడ్ల పుల్లయ్య, ఎలగందుల లక్ష్మీనారాయణ, బిర్రు నారాయణ, చిన్నం సాయిలు లాంటి కమ్యూనిస్టు కార్యకర్తలు కాల్పులలో మరణించారని తెలిపారు. ఆ కాల్పులలో జనగామ మాజీ ఎమ్మెల్యే ఏసిరెడ్డి నరసింహారెడ్డి తొడ నుండి తూట దూసుకెళ్లిందని చెప్పారు. ముస్లిం మైనార్టీలకు చెందిన తురుముఖాన్, ముగ్దుమ్ మొహినుద్దీన్, లాంటి అనేకమంది మతాలకు అతీతంగా పోరాడిన విషయాన్ని మరచిన బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు చరిత్రను వక్రీకరిస్తూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పై దుష్ప్రచారాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోరిగాడి రమేష్, ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, కాసుల నరేష్, ఘనగాని రాజు, బర్ల సిద్దులు, వడ్డేమాన్ విప్లవ్, కూరెళ్ళ రవి, ఎర్ర రాజు, ఎండి అమీర్, చెక్క పరుశు రాములు, మద్దేల నాగరాజు, సన్నీ, తదితరులు సదస్సుకు వెళ్ళిన వారిలో ఉన్నారు...

# నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి

## పి వై ఎల్ డిమాండ్....

**ఆలేరు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** దేశంలో, రాష్ట్రంలో తీవ్రంగా పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జరిగిన పివైఎల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగి, యువత నిరుత్సాహానికి , లోన్ అవుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో విస్తృతంగా విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులను అరికట్టడంలో ప్రభుత్వాలు వైఫల్యం పెద్దాయని ఆరోపించారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని కాపాడుతూ, ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని నివారించేందుకు ప్రభుత్వం వెంటనే కార్యచరణ రూపొందించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపి, యువత, విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు అయిన విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు విద్యం ఇస్తున్నాయని తెలిపారు. ప్రజలు వ్యాధిన బారిన పడి పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పాలకవర్గాలు లేక, పారిశుద్ధ్యం పడకేసి, మురుగునీరు రోడ్లపై ప్రవహించి, దోమలకు నిలయాలుగా మరి విష జ్వరాలు విజృంభిస్తున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేయడమే తప్ప, అభివృద్ధికి కనీసం ఎక్కడ నిధులు కేటాయించే పరిస్థితి లేదని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య జటిలమై, పట్టిపీడిస్తున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేక, తప్పుడు పద్ధతులలో కలుషితమైన వ్యవస్థ ఏర్పాటులో భాగం కాకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. మద్యం, మాదకద్రవ్యాల విచ్చలవిడిగా విక్రయాలు చేపడుతున్న అరికట్టాల్సిన అధికారులు, తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. మాదకద్రవ్యాల వ్యతిరేకత



కోసం పివైఎల్ అధికారులకు, ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించేందుకు నిరంతరం ముందు ఉంటుందని హామీ ఇచ్చారు. దేశంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం పాసిస్టు విధానాలతో, మతం ముసుగులో ప్రజల పైన నిర్బంధం కొనసాగిస్తూ, ప్రగతిశీల శక్తుల పైన ఉక్కు పాదం మోపుతోందని మండిపడ్డారు. ప్రభుత్వ వైద్యాలయాలు సమస్యలకు నిలయంగా మారిందని అన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పివైఎల్ నిరంతరం పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి చీరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు ఎలగందుల సిద్దు, వడ్లకొండ నాగరాజు, షికిలం కుమారస్వామి, ఆకుల కృష్ణ, షికిలం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు...

# ఆలేరులో మావో49వ వర్ధంతి...

## పీడిత ప్రజల విముక్తికి మార్క్సిజం, లేనినిజం, మావో ఆలోచన విధానమే సరైనది....

**ఆలేరు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచంలోని పీడిత,ప్రజల విముక్తికి మార్క్సిజం, లేనినిజం మావో ఆలోచన విధానమే సరైనది సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో మావో 49వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949లో మార్క్సిస్టు మహిపాధ్యాయులు మావో జడాంగ్ నాయకత్వంలో కమ్యూనిస్ట్ పార్టీ లాంగ్ మార్చ్, ఎర్రదైన్యం సుదీర్ఘ కాలం వీరోచితంగా పోరాడి లక్షలాది మంది అమరులు అయ్యారని తెలిపారు. హిమాలయాల కంటే విలువైన వారి జీవితాలను త్యాగాలు చేసిన ఫలితంగానే చైనాలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ఏర్పాటు చరిత్రను మావో చెడాంగ్ సొంతం చేసుకున్నారని సొంతం చేసుకున్నారని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మావో అనుసరించిన పోరాటపందా, ఆలోచన, మార్క్సిస్టు దృక్పథం చైనా



ప్రజల భవిష్యత్తును మార్చి వేసిందని తెలిపారు. తరతరాల దోపిడీ, పీడనాల నుండి జపాన్ సామ్రాజ్యవాద దురాక్రమణ నుంచి చైనా ప్రజలను విముక్తి చేసి, చైనాను జనచైనగా, విముక్తి చేనగా మార్చిన విప్లవ కమ్యూనిస్టు యోధులు మావో అని ఈ సందర్భంగా కొనియాడారు. మావో పోరాట స్ఫూర్తి, ఆలోచన విధానం వెలుగులో ప్రపంచంలోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకొని, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ, అగ్రరాజ్యంగా వెలుగొంది ఎందుకు కమ్యూనిస్టు ప్రభుత్వం చేస్తున్న కృషి ఏ కారణం అని స్పష్టం చేశారు. నేడు దేశంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను, మత విద్వేష రాజకీయాలను, ప్రజల మధ్యన విభజన రేఖను, ప్రజలపై, ప్రజాస్వామిక వాదుల పట్ల అనుసరిస్తున్న తప్పుడు ధోరణులను, సామ్రాజ్యవాద, బడా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే దోపిడీ విధానాలను ఎండగడుతూ ప్రజలు పోరాట పందాలు ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధానమైన హామీలను నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం నేటికీ అందడం లేదని చెప్పారు. 500 రూపాయలకే గ్యాస్ పథకం అత్యధిక మంది మహిళలకు అందకుండా, అనేక ఆంక్షలు విధిస్తున్నారని చెప్పారు. దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం కలలుగన్న మావో కలలను నిజం చేసేందుకు, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సిటీ ఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, నాయకురాలు చీరబోయిన లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు చీరబోయిన కొమురయ్య, మామిడాల బాల మల్లేష్, అయిల యాకయ్య, పంజాల మురళి, చింతకింది సత్యనారాయణ, గడ్డం మంకయ్య, కొంగరి సాయిరాం, చింతకింది సిద్దులు, వంగాల నరసింహారెడ్డి, పాకాల నరేష్, బూస శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు....

# పంట పొలాల్లో మృతదేహం లభ్యం



**ప్రతినిధి ముఖీద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో నిన్న సోమవారం నాడు కీ సరి సంతోష్ అనే వ్యక్తి మృతదేహం పంట పొలంలో కనబడింది.. కేసరి సంతోష్.. వయస్సు 24 సంవత్సరాలు.. తల్లి కీసరలక్ష్మి. తండ్రి కేసర పెద్ద సాయిలు. గ్రామం తాడ్వాయి. మండలం తాడ్వాయి. జిల్లా కామారెడ్డి నుంచి. బ్రతుకుతెరువు కోసం వేల్పూర్ మండలం వేల్పూర్ గ్రామంలో దొమ్మేటి వెంకటేష్ గౌడ్ .. తండ్రి దొమ్మేటి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి దగ్గర గత ఎనిమిది తొమ్మిది నెలలుగా పొలం పనులు చేసుకోవడానికి వేల్పూర్ కి వచ్చారు వ్యవసాయ పనిచేస్తుండగా గత నెల 19వ తేదీ ఆగస్టు 2025 రోజున పొలం పనికి వెళ్లి సాయంత్రానికి గాను ఇంటికి తిరిగి రాలేకుండా ఉండడం వలన రెండు మూడు రోజులు చూసి తేదీ 21 ఆగస్టు 2025 రోజున మృతుడి అన్న నరేష్ బావ ప్రవీణ్ ఫిర్యాదు మేరకు పిటిషన్ ఇవ్వడం వల్ల వేల్పూర్ ఎస్ఐ సంజీవ్ మనిషి మిస్సింగ్ కేస్ ఫైల్ చేసి దర్యాప్తు చేయగా నిన్న అనగా తేదీ ఎనిమిది సెప్టెంబర్ 2025 సోమవారం నాడు కీసరి సంతోష్ అనే వ్యక్తి మృత్యువాత పడుతూ వెంకటేష్ గౌడ్ పంట పొలంలో శవమై కనిపించాడని పంట పొలంలో శవం పూర్తిగా కుళ్ళిపోయి ఎముకలు మాత్రమే మిగిలాయని స్పష్టం అవడంతో మృతుని తల్లిదండ్రులకు కుటుంబీకులకు సమాచార అందించగా ఈరోజు ఆర్మూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, వేల్పూర్ ఎస్ఐ సంజీవ్ ఆధ్వర్యంలో మృతుడి అన్న నరేష్ బావ ప్రవీణ్ ఫిర్యాదు మేరకు మృతుడు కీసర సంతోష్ అతను వేసుకున్న బట్టల ఆధారంగా కుళ్ళిపోయిన శవం మృతదేహం కీసరి సంతోషదేనని దర్యాప్తులో ఇన్వెస్టిగేషన్లో శవాన్ని పంట పొలాల నుంచి బయటకు తీసి పోస్టుమార్టం పంచనామా నిమిత్తం ఆర్మూర్ ఆస్పత్రికి తరలించామని మృతుడి మరణం సహజ మరణమా లేక ఎలాగైనా మరణించాడు అనే కోణంలో దర్యాప్తు చేస్తూ దొమ్మేటి వెంకటేష్ గౌడ్ ను పిలిపించి ఇన్వెస్టిగేషన్ జరిపామని పోస్టుమార్టం పంచనామా ఫోరెన్సి రిపోర్ట్స్ వచ్చిన తర్వాత తదుపరి విషయాలను తెలియజేస్తామని ఆర్మూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. దర్యాప్తు చేసి పంచనామా చేసి పోస్టుమార్టానికి మృతుడి ఎముకలను కుళ్ళిపోయిన బాడిని ఆస్పత్రికి పంపించామని తెలిపారు. పూర్తి సమాచారం పోస్ట్ మార్టం రిపోర్ట్ వచ్చినంక వెల్లడిస్తామని స్థానిక ఎస్సై సంజీవ్ తెలిపారు

# ప్రభుత్వ విప్ సమక్షంలో కాంగ్రెస్లో చేరిన మురళి....











**ఆలేరు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, చేనేత కళాకారుల సంఘం నేత చింతకింది మురళి మంగళవారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తన అనుచరులతో కలిసి చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే ఐలయ్య కాంగ్రెస్ పార్టీ కండువాళ్లు మెడలో కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కొత్త, పాత నాయకులు సమన్వయంతో ముందుకు సాగి, అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# రంపచోడవరం మండలంలో రేషన్ కార్డుల పంపిణీ

## ముసురు మిల్లి పంచాయతీలో ప్రజలకు అందజేత



**రంపచోడవరం, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలోని ముసురుమిల్లి పంచాయతీలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమకు కేటాయించిన రేషన్ కార్డులను స్వీకరించారు. స్థానిక అధికారులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. లబ్ధిదారుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, ఒక్కొక్కరికి కార్డులను అందజేయడం జరిగింది. మహిళలు, వృద్ధులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల ముందుకు వచ్చిన అధికారులు మాట్లాడుతూ "ప్రభుత్వం ప్రతి అర్హుడికి రేషన్ సదుపాయాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తోంది. కొత్తగా రేషన్ కార్డు పొందిన కుటుంబాలకు ఇకపై ఆహార భద్రతలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు" అని తెలిపారు. గ్రామంలో ఆహ్లాదకర వాతావరణం నెలకొనగా, ప్రజలు అధికారులు తీసుకుంటున్న శ్రద్ధను అభినందించారు. సక్రమంగా ఏర్పాట్లు చేసిన గ్రామ సచివాలయ సిబ్బందిని ప్రజలు ప్రశంసించారు. ఈ రేషన్ కార్డు పంపిణీతో ముసురుమిల్లి పంచాయతీ ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు మరింత చేరువ అవుతున్నాయి.

# సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్....





**ఆలేరు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ లోని జలసౌధలో మంగళవారం నాడు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంధమల్ల ప్రాజెక్టు పనులను ప్రారంభించి వేగవంతం చేయాలని సమీక్షా సమావేశంలో మాట్లాడారు. సానుకూలంగా స్పందించిన నీటిపారుదల శాఖ మంత్రి, అధికారులు, త్వరలోనే పనులు చేపట్టి, రిజర్వాయర్ నిర్మాణం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు....

# కాలేజీకి నివాళులు అర్పించిన తహసిల్దార్....



**ఆలేరు సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన యావత్ జీవితాన్ని అంకితం చేసి, ప్రజలలో చైతన్యాన్ని రగిలించేందుకు తన కవిత్వంతో పోరాటం చేసిన కాళోజీ నారాయణరావు కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అశోక్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, ఆర్ఐ లు పూర్ణచంద్రరావు, భద్రయ్య, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# 21 నుంచి స్కూళ్లకు దసరా సెలవులు

సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్): తెలంగాణలో దసరా సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు పాఠశాలలకు సెలవులు ఇస్తున్నారు. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు జూనియర్ కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎంపీలతో ముఖ్యమంత్రి భేటీ....





**హైదరాబాద్ సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఉప రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో సమావేశం అయ్యారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు విషయంలో ఎంపీలకు దశా దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఇతర ఎంపీలు పాల్గొన్నారు....

# కవి రచయిత కలోజు నారాయణరావు గారికి ఘన నివాళులు



**గట్టుప్పల్ సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ కవి రచయిత కాళోజి నా రా య ం ణ రా వు . 0 9 . సెప్టెంబర్1914-13 నవంబర్ అతను ఒక 2002. భారతీయ కవిగా ఎన్నో కవిత్వాలు పుస్తకాలు రాసి గ్రంధాలయాలు ఏర్పాటు చేయడం జరిగినది ఫాస్టెస్ట్ వ్యతిరేకాన్ని మరి తెలంగాణ కార్యక్రమంలో. ఎన్నో ప్రఖ్యాతిగాంచిన పుస్తకాలను. అందజేసిన వ్యక్తి ప్రజా కవిగా అని పిలవబడును ఆయనని ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన. స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు అతను1992. భారతదేశంలో రెండవ అత్యున్నతమైన పౌర పుష్కర. పద్మ విభీషం అవార్డును అందుకున్న. వ్యక్తి పోరాటాలు చేసి ప్రజలందరికీ కవిత్వాల రూపంలో ప్రజలను మమేకం చేసిన వ్యక్తి ఈరోజు అతన్ని. పూలమాలవేసి కాళోజి నారాయణరావు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ. గట్టుపల్లి మండలం తాసిల్దార్ ఆఫీస్ లో. ఎమ్మార్వో రాములు. డిప్యూటీ తాసిల్దారు సుకన్య. అదేవిధంగా ఎమ్మార్వో స్టాఫ్స్. భీమనపల్లి ప్రశాంత్. కృష్ణ జైహింద్ సాయి మల్లయ్య. ప్రభుత్వ అధికారులు అందరూ పూలు వేసి అతనికి నివాళులర్పించడం జరిగినది

# భూములకు ఫైనాన్స్ ఇస్తున్నారు



**చండూర్ సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** భూములు సేల్ డీడ్ చేసుకొని అప్పులు ఇస్తున్నారు. ఏజీపీఏ, జీపీఏ చేయించుకొని కొంత మంది ఫైనాన్స్ కు డబ్బులు ఇస్తున్నారు. ఇటీవల కొన్ని ఘటనలు నా దృష్టికి వచ్చాయి. ప్రారంభంలో ఇది మంచిగా అని పించినా ఆ తర్వాత గొడవలకు దారి తీసే పరిస్థితి ఉంది. చండూర్ మండలంలో కొన్ని ఘటనలు చోటు చేసుకున్నాయి.రైతుల భూములు కొన్నివై వాట్ ఖాతా భూములు, పొషెషన్ లో లేని భూములు. కొంత మంది మాయమాటలు చెప్పి అమాయకులను మోసం చేస్తున్నారు. డబ్బులు ఇచ్చి ఇలాంటి సేల్ డీడ్, ఏజీపీఏ, జీపీపీఏ చేసుకునే వాళ్లు సైతం జాగ్రత్త పడాల్సిందే. భూములు తనఖా పెట్టుకొని డబ్బులు ఇవ్వొచ్చునేమో.. కానీ వాస్తవాలు తెలుసుకోకుండా అప్పులిచ్చి ఆ తర్వాత కొత్త సమస్యలు కొని తెచ్చు కోవడం ఇబ్బందిగా మారుతుంది. గ్రామాల్లో వివాదాలు చెలరేగే అవకాశం ఉంది. మార్కెట్ విలువ, బహిరంగ మార్కెట్ విలువకు మధ్య తేడా ఉండ దంతోనే సేల్ డీడ్ చేయించుకొని అప్పులు ఇచ్చే దందా యథేచ్ఛగా సాగుతుంది.- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు-కురుపాటి గణేష్...

# భీంగల్ పట్టణ కేంద్రంలో నూతన గా లైన్స్ క్లబ్ ఏర్పాటుకి అవగాహన సదస్సు నిర్వహించిన లైన్స్ క్లబ్ నిర్వాహకులు





**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పడాల పురేందర్ ఆధ్వర్యంలో భీమ్ గల్ పట్టణంలోని %వా.జీ% ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన క్లబ్ ఏర్పాటు కొరకు గవర్నర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ: లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సంస్థ. సుమారుగా 200 పైగా దేశాలలో సేవలందిస్తున్న ఏకైక సంస్థ లయన్స్ క్లబ్అని తెలిపారు.లయన్స్ క్లబ్ యొక్క మెంబర్షిప్, దీని ద్వారా ఉపయోగాలు సోషల్ సర్వీస్, క్లబ్ ద్వారా పేదవారికి సహాయం చేయడం, ఆరోగ్య సమస్యలు ఉన్న, కంటి చూపు కంటి మోతి బిందు వంటి ఆపరేషన్లు, గుండెకు సంబంధించిన ఆపరేషన్లు, లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా చేయబడుతుంది తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గవర్నర్ అమర్నాథ్ , ఆల్ ఇండియా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బసవేశ్వర్, రాజన్న, విశ్వనాథ్, సుధీర్ బాబు, చైతన్య సురేష్,, బద్రి, ప్రసాద్ రావు, అశోక్, గంగాసాగర్, జగదీశ్వర్, శివ చరణ్, హనుమాన్లు, సంజీవ్, రమేష్, నవీన్, ముఖిత్, హరీష్, అరుణ్, భూషణ్, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు...

# విశ్రాంత ఉద్యోగులు అగ్రికల్చరల్ జాయింట్ డైరెక్టర్ కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు కూరగాయల విత్తనాల కిట్టులు పంపిణీ




**యానం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** యానం అగ్రిహార్టీ కల్చరల్ సొసైటీ యూనియన్ టెరిటరీ పాండిచ్చేరి సెక్రటరీ కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు ఆధ్వర్యంలో ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఐ.ఏ.ఎస్ చేతులమీదుగా బెండ, దొండ,వంగ,టమాట, చిక్కుడు తదితర కూరగాయల విత్తనాల కిట్టులను షెడ్యూల్ తెగల వారికి ఉచితంగాను మరియు ఇతర వర్గాల వారికి 50 శాతం రాయితీపై కూరగాయల విత్తనాల కిట్టులను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు మాట్లాడుతూ యానం ప్రజలకే కాకుండా ఇంజరం,పల్లిపాలెం లచ్చిపాలెం,మల్లవరం, ఎదుర్లంక రైతులకు కూడా 50 శాతం రాయితీపై కిట్లు పంపిణీ చేయడం జరిగినదని వివిధ రకాల కూరగాయల సాగు మరియు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించుటకు కరపత్రాలను పంపిణీ చేశామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాకినాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఊబలంక సుబ్బరాయుడు, కాళ్ళ సత్యనారాయణ సూరపరెడ్డి వీర రాఘవులు, నందికోళ్ల ప్రభాకర్, వి.ఈ.ఓ విజయ్ కుమార్, ఎస్-శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు...

# హైకోర్టు స్టేటస్ క్యూ ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయవద్దు

-సబ్ రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేసిన మహమ్మద్ సలీం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 09: (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లో గల 8. 42 గుంటల స్థలంపై స్టేటస్ క్యూ హైకోర్టు ఆర్డర్ ఉన్నందున ఎవరికి రిజిస్ట్రేషన్ చేయవద్దని స్థలం యజమాని మహమ్మద్ సలీం సబ్ రిజస్ట్రార్ శ్రీధర్ కు కోర్టు ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. ఆస్మా అంజుమ్ అనే మహిళ 2004 లో పెర్కిట్ లోని సర్వేనెంబర్ 380/1ఉ/2/2/1లో4.21 గుంటలు, 380/1ఉ/2/2/2 లో 4.21 గుంటల స్థలాన్ని తుమ్మల రాంప్రసాద్, ఆసిఫ్ అహ్మద్, నవీన్, నర్సింలు, చిన్న రాజన్న లకు విక్రయించగా వారు బడకల సంతోష్, ఏనుగు సాగర్, మహమ్మద్ సలీం, శ్రావన్లకు చెందిన స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించారని మహమ్మద్ సలీం తెలిపారు. దీంతో స్థలాన్ని విక్రయించిన ఆస్మా అంజుమ్ హైకోర్టును ఆశ్రయించి 8.42 గుంటల స్థలంలో ఎలాంటి పనులు, రిజిస్ట్రేషన్ చేయవద్దని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ స్థలంపై 2024 లో స్టేటస్ క్యు ఆర్డర్ ను జారీ చేసిందన్నారు. కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని ఆయన కోరారు. ఇన్చార్జి సబ్ రిజస్ట్రార్ శ్రీధర్ కు కోర్టు ఆర్డర్ కాపీని అందజేశారు.

# శ్రీశైలం మండలం సున్నిపెంటకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో కొత్తరోడ్లు





**శ్రీశైలం సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట లో ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకుమెయిన్ రోడ్లు 9 కోట్ల రూపాయలతో ఇరువైపులా కాలువలు 11 లేదా15,మీటర్లవెడల్పుతో మహెూన్నతమైన కొత్త రోడ్లు వేయనున్నారు ఈ సందర్భంగా శ్రీశైలం మండల ఇంచార్జ్ యుగంధర్ రెడ్డి తెలియజేశారు ఎన్టీఆర్ విగ్రహం నుండి పాలిటెక్నిక్ కాలేజీ వరకు బస్టాండ్ సెంటర్ నుండి పూర్ణానంద ఆశ్రమం కాకుల సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు అటు నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఈ రోడ్డు వేనున్నామని శ్రీశైలం మండలం ఇంచార్జ్ యుగంధర్ రెడ్డి తెలిపారు అదేవిధంగా గత ప్రభుత్వం చేయలేని పనులన్నీ ప్రభుత్వం చేయనుందని ఆయన తెలిపారు ప్రజలు ఇబ్బందులు గురి కావడాన్ని చూసి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రోడ్లకు గ్రాండ్ విడుదల చేయించి ఈ పనులు చేయనున్నారని యుగంధర్ రెడ్డి తెలిపారు

# కేటీఆర్‌ను కలిస్తే తప్పేంటి.. దానికి రేవంత్‌రెడ్డి పర్మిషన్ తీసుకోవాలా.. నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు





బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఇటీవల భేటీ కావడంపై కూడా ఏపీ మంత్రి, టీడీపీ నేత నారా లోకేశ్ స్పందించారు. కేటీఆర్‌ను కలుస్తానని.. ఆయన్ను ఎందుకు కలవకూడదని ఆయన ప్రశ్నించారు. గతంలోనూ వివిధ సందర్భాల్లో కేటీఆర్‌ను కలిశానని గుర్తుచేశారు. కేటీఆర్‌ను కలవాలంటే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అడగాలా అని ప్రశ్నించారు. తెలంగాణపై టీడీపీ ఫోకస్ చేస్తుందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. జూబ్లీహిల్స్‌లో టీడీపీ పోటీపై పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుదే తుది నిర్ణయమని పేర్కొన్నారు. కవితను టీడీపీలోకి తీసుకోవడమంటే జగన్‌ను చేర్చుకున్నట్లేనని వ్యాఖ్యానించారు. ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ఎందుకు ఓటు వేశారో జగన్‌ను వైసీపీ ఎంపీలు అడగాలని నారా లోకేశ్ సూచించారు. ఇప్పుడే కాదు.. 2029 ఎన్నికల్లోనూ మోదీకి మద్దతిస్తామని స్పష్టం చేశారు. రెడ్‌బుక్‌లో చాలా స్కామ్‌లు ఉన్నాయని నారా లోకేశ్ అన్నారు. అవన్నీ బయటకు వస్తాయని తెలిపారు. ఆ భయంతోనే జగన్ బెంగళూరులో ఉంటున్నారని విమర్శించారు. ఏపీ లిక్కర్ కేసులో ప్రభుత్వ జోక్యం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసు విచారణ పారదర్శకంగా కొనసాగుతోందని తెలిపారు. ఫైబర్ నెట్‌ను టాటా సంస్థకు ఇచ్చే చర్చ జరగలేదని స్పష్టం చేశారు.

# రాజమండ్రిలో రక్షక భటులకే రక్షణ లేదు

-నగర నడిబొడ్డున సంఘటన ఇందుకు తార్కాణం!

-ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి ?

-దీనికి ఎవరు బాధ్యులు .. ఈవీఎం ఎమ్మెల్యే సమాధానం ఏంటి

-ఇది యథేచ్ఛగా సాగే భూ సెటిల్ మెంట్ ల ఫలితం కాదా

-పట్టపగలే మెయిన్ రోడ్డు సెంటర్ లో భూ కబ్జా మాటేమిటి

-వీళ్లందరినీ పెంచి పోషించేదెవరు ?

-రాజకీయ అండదండలేకుంటే బ్లేడ్ బ్యాచ్ పోలీసులపై దాడి చేయగలరా?

-ఇలాంటి బ్యాచ్ మీద రౌడీ షీట్స్ ఎందుకు తెరవడం లేదు?

-వీళ్ళను ఎందుకు నగర బహిష్కరణ ఎందుకు చేయడం లేదు

-బ్లేడ్ బ్యాచ్ లను అరికడతామని ప్రకటిస్తూ ఏమిటి వ్యవహారం?

-కూటమి ప్రభుత్వ తీరుని ప్రశ్నించిన మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘటన చూస్తుంటే, అసలు రక్షక భటులకే రక్షణ కరువైతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని మాజీ ఎంపీ, వైస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. పోలీసులపై దాడికి దిగిన ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అయిందని ఆయన గుర్తుచేసారు. ఈఘటనపై మంగళవారం మాజీ ఎంపీ భరత్ స్పందిస్తూ, నగర నడిబొడ్డున కోటిపల్లి బస్టాండ్ నుంచి మెయిన్ రోడ్డు వరకు తప్పతాగిన యువకులు సృష్టించిన భీభత్సానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. బ్లేడ్ బ్యాచ్ లను అరికడతామని చెప్పే ఈవీఎం ఎమ్మెల్యే ఈ ఘటనకు ఏం సమాధానం చెబుతారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానికంగానే ఎమ్మెల్యేల తాలూకా వాళ్ళు యథేచ్ఛగా భూ సెటిల్ మెంట్ లు చేస్తున్నారని, భరత్ ఆరోపించారు. భూ సెటిల్ మెంట్ ల గురించి అధికార పార్టీకి వంతపాడే చానల్స్ లోనే కథనాలు వస్తున్నాయని ఆయన గుర్తుచేసారు. అందుకు ఈవిధంగా యువత పిచ్చి పిచ్చిగా వ్యవహరించే దుస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఇదా కూటమి ప్రభుత్వ ఘనకార్యం అని పేర్కొన్నారు. మొన్నటికి మొన్న నగర నడిబొడ్డున కుమారి టాకీస్ సమీపంలో భూ కబ్జాకు దిగిన ఘటన ఆందోళన కోరామన్నారు. అసలు ఇలాంటి వాళ్ళను పెంచి పోషించేదెవరని ఆయన నిలదీశారు. రాజకీయ అండదండలేకుండా పోలీసులపై దాడికి దిగే సాహసం ఎవరు చేస్తారన్నారు.ఇలాంటి వాళ్ళను గుర్తించి, రౌడీ షీట్లు ఎందుకు తెరవడం లేదని, నగర బహిష్కరణ ఎందుకు చేయడం లేదని, ఎవరి ఒత్తిళ్లు పనిచేస్తున్నాయని భరత్ ప్రశ్నించారు. ఈ పాపాలు , ఘోరాలకు కారణం నేటి పాలకులే అనటంలో సందేహమే లేదని ఆయన పేర్కొన్నారు. పాలనను సంస్కరించుకొకపోతే అత్యంత ప్రమాద స్థాయికి చేరుకుంటామని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు

# సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎండలో దంపతుల వినూత్న నిరసన

-సర్వేనెంబర్ 126 లో సబ్ డివిజన్ చేయాలని..

-2 ఎకరాల 10 గుంటల స్థలాన్ని సర్వే చేసి చూపించాలి..

-హామీ ఇచ్చిన సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 09: (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలంలోని ఇస్సాపల్లి గ్రామం సర్వేనెంబర్ 126 లో రెండు ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమిని సర్వే చేసి చూపించాలని కోరుతూ ఇస్సపల్లి గ్రామానికి చెందిన నీరడి సాయన్న దంపతులు ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మండుటెండలో పడుకుని వినూత్న నిరసన తెలిపారు. రెండు ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమిని మహేష్ అనే వ్యక్తి 12 సంవత్సరాల క్రితం కబ్జా చేసి వ్యవసాయం చేసుకుంటున్నాడని, అదేంటని అడిగితే మహేష్, అతని బావమరిది సురేష్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని నీరడీ సాయన్న దంపతులు తెలిపారు. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించగా సర్వే చేసి భూమి హద్దులు చూపించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన అమలు చేయడం లేదని వారన్నారు. డివిజన్ సర్వేయర్ జగన్నాథం, మండల సర్వేయర్ రత్నాకర్ సర్వేనెంబర్ 126 లో సర్వే చేసిన డివిజన్ చేసి తన భూమిని చూపించలేదని, దళిత, పేద కుటుంబానికి చెందిన తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. సుమారు గంటసేపు మండుటెండలో పడుకుని సాయాన్ని దంపతులు పోలీసులు వచ్చి సర్ది చెప్పిన వినలేదు. తాసిల్దార్ సత్యనారాయణ కల్పించుకుని సబ్ కలెక్టర్ వద్దకు తీసుకెళ్లారు. తనకు జరుగుతున్న అన్యాయాన్ని సాయన్న దంపతులు సబ్ కలెక్టర్కు వివరించారు. సబ్ కలెక్టర్ న్యాయం చేస్తామని ఆందోళన చెందవద్దని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. కొక్కెర భూమన్న స్పందించి సాయన్న దంపతులకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ ను కోరారు.

# మౌలిక వసతులపై టిడిపి నాయకులు పర్యవేక్షణ..






**వెల్దుర్తి సెప్టెంబర్ 9 (అఖండ భూమి) :** పట్టణంలో రెండో వార్డ్ నందు పలు మౌలిక సమస్యలపై టిడిపి మండల కన్వీనర్ టి. బలరాం గౌడ్ సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి అరవేక్షించడం జరిగింది. వార్డులో ఉన్న మినీ వాటర్ ట్యాంక్ పైపు శిథిలం కావడం తో అక్కడ ప్రజలకు నీటి సమస్య మండల కన్వీనర్ టి.బలరాం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి దృష్టికి రావడంతో తమ సొంత నిధులతో పైపులైను ఏర్పాటుచేసారు. అలాగే శిథిల అవస్థలో ఉన్న నీళ్ల ట్యాంకు మరమ్మత్తులు కూడా చేస్తామని తెలిపారు. రెండవ సచివాలయం ఆవరణంలో చుట్టూ చెత్త చెదారం కంపచెట్లతో నిండి సచివాలయంలోకి విషపురుగులు వస్తున్నాయని సిబ్బంది వారి దృష్టికి తీసుకురావడంతో వారి సమస్యను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. అదేవిధంగా ఆకతాయిలు మద్యం సేవించి సచివాలయంకి చెందిన సామగ్రిని ధ్వంసం చేసారని వారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. సచివాలయ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

# ముఖంపై ఉండే అవాంఛిత రోమాలను తొలగించుకోవాలంటే.. మహిళలు ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..!

ముఖం అందంగా కనిపించాలని అందరూ కోరుకుంటారు. ముఖ్యంగా మహిళలకు తమ అందంపై కాస్త శ్రద్ధ ఎక్కువగానే ఉంటుందని చెప్పవచ్చు. అయితే మహిళలు ఎదుర్కొనే సౌందర్య సమస్యల్లో అవాంఛిత రోమాలు కూడా ఒకటి. ముఖంపై కొందరికి అవాంఛిత రోమాలు ఏర్పడుతుంటాయి. ఇవి ఏర్పడేందుకు అనేక కారణాలు ఉంటాయి. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉండడం, మెడిసిన్లను అధికంగా ఉపయోగించడం, వంశ పారంపర్యత, హార్మోన్ల సమస్యలు వంటి కారణాల వల్ల అవాంఛిత రోమాలు వస్తుంటాయి. అయితే ఇందుకు ఖరీదైన బ్యూటీ పార్లర్ చికిత్సలను చేయించుకోవాల్సిన అవసరం లేదు. మన ఇంట్లో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతోనే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.



### చక్కెర, నిమ్మరసం..

చక్కెర, నిమ్మరసంతో వాక్సింగ్ చేస్తే అవాంఛిత రోమాలు తొలగిపోతాయి. ఈ చిట్కా అద్భుతంగా పనిచేస్తుంది. సహజసిద్ధమైన పదార్థాలు కనుక ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ సైతం ఉండవు. ఇందుకు గాను 2 టేబుల్ స్పూన్ల చక్కెర, 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం, 1 టేబుల్ స్పూన్ నీళ్లను తీసుకోవాలి. చక్కెర, నిమ్మరసం, నీళ్లను కలిపి ఒక చిన్న పాన్‌లో తీసుకోవాలి. దీన్ని సన్నని మంటపై వేడి చేయాలి. చక్కెర పూర్తిగా కరిగి గోల్డెన్ బ్రౌన్ రంగులోకి మిశ్రమం మారుతుంది. చిక్కని పేస్ట్‌లా ఆ మిశ్రమం మారుతుంది. అనంతరం చల్లార్చి ఆ మిశ్రమం గోరువెచ్చగా ఉండగానే దాన్ని అవాంఛిత రోమాలు ఉన్న చోట రాయాలి. ముందుగా చర్మాన్ని శుభ్రం చేసి పొడిగా అయ్యే వరకు వేచి ఉండాలి. తరువాత ముందుగా సిద్ధం చేసుకున్న మిశ్రమాన్ని చర్మంపై ఒక దట్టమైన పొరలా రాయాలి. వెంట్రుకలు పెరిగే దిక్కుగా ఈ మిశ్రమాన్ని రాయాల్సి ఉంటుంది. అనంతరం ఒక శుభ్రమైన వస్త్రాన్ని తీసుకుని దాన్ని ముందుగా రాసిన మిశ్రమంపై వేసి చక్కగా పరుచుకునేట్లు గట్టిగా ఒత్తిడి కలిగించాలి. తరువాత చర్మాన్ని గట్టిగా పట్టుకుని ఆ క్లాత్‌ను తీసేయాలి. ఈ చిట్కాను ప్రతి 2 లేదా 3 వారాలకు ఒకసారి పాటిస్తుంటే ఉపయోగం ఉంటుంది.

### శనగపిండి, పసుపు..

అవాంఛిత రోమాలను తొలగించడంలో శనగపిండి, పసుపు కూడా పనిచేస్తాయి. ఇవి కూడా సహజసిద్ధమైనవే కనుక ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. 2 టేబుల్ స్పూన్ల శనగ పిండి, 1 టీస్పూన్ పసుపు, తగినన్ని నీళ్లు లేదా పాలను తీసుకుని బాగా కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని వెంట్రుకలు ఉన్న చోట రాయాలి. బాగా పొడిగా అయ్యే వరకు సుమారుగా 15 నుంచి 20 నిమిషాల పాటు వేచి ఉండాలి. పొడిగా అయ్యాక నీళ్లతో స్క్రబ్ చేస్తూ నెమ్మదిగా ఆ మిశ్రమాన్ని తొలగించాలి. ఈ చిట్కాను పాటించడం తేలిక కనుక వారంలో 2 లేదా 3 సార్లు పాటించవచ్చు. దీన్ని పాటిస్తున్నా కూడా అవాంఛిత రోమాలు తొలగిపోతాయి.

### ఎర్ర కందిపప్పు..

ఆలుగడ్డలు, ఎర్ర కందిపప్పులను వాడుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇందుకు గాను 1 ఆలుగడ్డను, 1 టేబుల్ స్పూన్ ఎర్ర కంది పప్పు పేస్ట్‌ను, 1 టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ నిమ్మరసాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. ఆలుగడ్డను పొట్టు తీసి దాని నుంచి రసం తీయాలి. ముందు రోజు రాత్రి పూట ఎర్ర కందిపప్పును నీటిలో నానబెట్టి మరుసటి రోజు దాన్ని మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఆలుగడ్డల రసం, ఎర్ర కంది పప్పు పేస్ట్, తేనె, నిమ్మరసం అన్నింటినీ కలిపి మిశ్రమంగా తయారు చేయాలి. తరువాత ఈ మిశ్రమాన్ని వెంట్రుకలపై రాసి 15 నుంచి 20 నిమిషాల వరకు పొడిగా అయ్యే వరకు వేచి ఉండాలి. అనంతరం వేళ్లతో నెమ్మదిగా ఆ మిశ్రమాన్ని తీసేయాలి. తరువాత నీళ్లతో శుభ్రం చేయాలి. ఈ చిట్కాను పాటిస్తున్నా కూడా అవాంఛిత రోమాల సమస్యను తగ్గించుకోవచ్చు. ఇలా పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559